తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
ఆదివారం
3 ఆగస్టు 2025
పేజీలు : 08
Follow :

# స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం..



## వీడని బంధం స్నేహం

## నేడు ఫ్రెండ్ షిప్ డే...




స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం... సృష్టిలో తీయని పదం స్నేహం... ఊహ తెలియని వయస్సు నుంచి ఊపిరి వదిలే వరకు స్నేహితులను మరిచిపోలేని రోజు నేడు ఆదివారం. నిరాశలో చిరు ఆశగా... దుఃఖంలో ఓదార్పుగా... సంతోషంలో భాగంగా జీవితంలో ప్రతి ఒక్కరికి స్నేహితుడు తప్పనిసరి అవసరం.. సోషల్ నెట్ వర్కింగ్ వచ్చిన నేపథ్యంలో స్నేహితుల మధ్య చాలా దూరం తగ్గిపోయిందని చెప్పవచ్చు. విడిపోయిన చిన్ననాటి స్నేహితులను కూడా కలిపింది. ఖండాలు దాటిన స్నేహితులను సోషల్ మీడియా కలుపుతోంది. దేశ విదేశాలకు ఒక్కసారి అప్ లోడ్ చేస్తే ఇట్టే చేరిపోయే ఫేస్ బుక్, వాట్సప్... ఈమధ్య ఫేస్ బుక్, వాట్సప్ లలో కూడా స్నేహితులు అయిన వారు చాలామంది ఉన్నారు.

*-చెన్నారావుపేట, ఆగస్టు 2 (జనం సాక్షి):*

## సింగరేణి అధికారి ఒత్తిడి తట్టుకోలేక బదిలీ వర్కర్ ఆత్మహత్యాయత్నం



**భూపాలపల్లి, ఆగస్ట్ 2 (జనం సాక్షి):** సింగరేణి అధికారులు ఒత్తిడి తట్టుకోలేక బదిలీ వర్కర్ ఆత్మహత్య ప్రయత్నం పూర్తి వివరాల్లోకి వెళితే భూపాలపల్లి ఏరియా సింగరేణి కేటీకే 8 ఇంక్లైన్ నందు విధులు నిర్వహిస్తున్నటువంటి పెసరు నాగరాజు బదిలీ వర్కర్ . గత కొంతకాలంగా తనపై అధికారి తనని నిత్యం మానసికంగా ఇబ్బందులకు గురి చేస్తూ అధికారాన్ని అడ్డుపెట్టుకొని మందు, మాంసము తీసుకురమ్మంటున్నారని వేధిస్తున్నాడని , బదిలీ వర్కర్ మేము ఆఫీసర్లు ఏమనుకుంటే అది చేస్తాం, నేను తలుచుకుంటే ఉద్యోగం చేయలేవు ఏమనుకుంటున్నావ్, బెదిరింపులకు గురి చేస్తున్నాడు. అధిక మొత్తంలో బిపి టాబ్లెట్స్ తీసుకుని ఆత్మహత్య ప్రయత్నం చేసినట్టు తెలుస్తుంది. ఈ విషయంపై సదురు వ్యక్తికి ఫోన్లో ప్రయత్నించగా స్విచ్ ఆఫ్ వస్తుంది.

## తాగునీరు కలుషితం ఇలా..

# మరి తాగేది ఎలా....!

- **లీకేజీ వలన కలుషితమయ్యే తాగునీరే మాకు దిక్కు అంటూ గ్రామస్తుల ఆవేదన...**
- **ఎన్నిసార్లు చెప్పినా అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగానే వ్యవహరిస్తున్నారు...**

**మంగపేట ఆగస్ట్ 02(జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఒక్కరికి ఇంటి అవసరాలకు, త్రాగునీటికి శుద్ధమైన మంచి నీరును అందించాలనే లక్ష్యంతో ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ, మిషిన్ భగీరథ పైపులైన్ లను కోట్లాది రూపాయలతో ఏర్పాటు చేసి ప్రతి ఒక్క కుటుంబానికి మంచినీరు అందిస్తుంది. కానీ కొందరు అధికారుల నిర్లక్ష్య వైఖరితో ప్రజలు తాగుతున్న శుద్ధ జలం (త్రాగునీరు) కాస్త కలుషిత నీరుగా మరి ఆ ప్రజలకే అనారోగ్య సమస్యలను తెచ్చిపెడుతున్నాయి. మంగపేట మండల



కేంద్రంలోని పొదుమూరు గ్రామానికి వెళ్ళవలసిన త్రాగునీరు గేట్ వాల్ లీకేజీ వలన పూర్తిగా త్రాగడానికి పనికిరాక గ్రామస్తులు ఎవరు ఆ నీటిని త్రాగడం లేదని ఆ నీటిని కేవలం స్నానాలకు మాత్రమే వాడుతున్నామని ఆ నీటిని త్రాగాలంటే భయంతోనే బోరు పంపు నుండి బిందెలలో నీటిని తెచ్చుకొని వంటకు చేసుకోవడానికి తాగడానికి వాడుకుంటున్నామని కాలనీవాసులు తెలుపుతూ ఆవేదన వ్యక్తపరిచారు. వర్షాకాలం రాగానే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి అంటూ అధికారులు కేవలం గ్రామాల్లో అవగాహనలు కల్పించడమే తప్ప గ్రామాల్లోని మంచినీటి పైప్ లైన్ లీకేజీలను విస్మరిస్తున్నారని ప్రజల అవసరాలకు ఉపయోగపడే మంచినీరు కలుషితంపై ఎందుకు పట్టించుకోకపోవడానికి గల కారణాలు ఏంటో అని అని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఇలా లీకేజీ కావడం వలన త్రాగునీరు అంతా పూర్తిగా నలుపు రంగులోకి మారి కసారంగా దర్శనమిస్తుంది. ఈ నీరు త్రాగడం వలన టైఫాయిడ్, డయేరియా వంటి విషజ్వరాల బారిన పడేప్రమాదం ఉంది కనుక ఈ విషయంపై అధికారులకు సమాచారం ఇచ్చిన కనీసం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తపరిచారు. పొదుమూరు గ్రామానికి వెళ్లవలసిన త్రాగునీరు గేట్ వాల్ లీకేజ్ రోడ్డు పక్కనే ఉండడంతో వాహనాల రాకపోకలలు, పశువుల వెళ్లడంతో వచ్చేటువంటి దుమ్ము ధూళి అంతా ఆ నీటిలోనే పడుతున్నాయని మిగతా 9లో..

## ఘనంగా టీబీజీకేఎస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి, ఆగస్ట్ 2 (జనంసాక్షి):** టీబీజీకేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి జన్మదిన వేడుకలను భూపాలపల్లి ఏరియా టీబీజీకే ఉపాధ్యక్షులు బడితల సమ్మయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి మాట్లాడుతూ . మొదటగా మిరియాల రాజిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి నాకు రాజిరెడ్డికి ప్రత్యేక అనుబంధం ఉంది ఎప్పుడూ కార్మికుల గురించి ఆలోచిస్తూ కార్మికుల పక్షపాతి కార్మిక నేత అహర్నిశలు కార్మికుల కోసం కష్టపడి మనస్తత్వం ఉన్న వ్యక్తి అన్నారు. ఆయన ఇటు వంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా భగవంతుని ప్రార్థిస్తున్నా ఈ కార్యక్రమంలో మధు, అవినాష్ ,నరేష్ నేత , సురేష్ ,వంశీ , సంపత్ కుమార్ , రాజేందర్ సింగరేణి కార్మికులు పాల్గొన్నారు .

## రాష్ట్రస్థాయి పోటీలలో మెడల్స్ సాధించిన బాలికల పాఠశాల విద్యార్థులు



**మహదేవపూర్ ఆగస్టు 2 (జనంసాక్షి):** జెడ్ పిహెచ్ఎస్ మహాదేవపూర్, బాలికల పాఠశాల 8వ తరగతి విద్యార్థులు, మాడిగ అక్షిత, పందుల గణేష్. 11 తెలంగాణ స్టేట్ జూనియర్ అండ్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపి యన్షిప్ జేఎన్ఎస్ స్టేడియం హనుమకొండలో ఈనెల 3,4,వ తేదీలలో జరుగుతున్న అథ్లెటిక్ ట్రయథ్లాన్ విభాగంలో పాల్గొంటున్నారని పాఠశాల పిడి గురుసింగ పూర్ణిమ తమ ప్రకటనలో తెలిపారు .ఈ సందర్భముగా ప్రధానోపాధ్యాయురాలు పి.సరిత,మాట్లాడుతూ విద్యార్థులు జిల్లా స్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ సాధించిన విద్యార్థులను రాష్ట్రస్థాయిలో పాల్గొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని , విద్యార్థులను అభినందించారు.

## మదర్ తెరిసా తోటకూరి కృష్ణమూర్తి బదిలి



**పర్వతగిరి ఆగస్టు 02 (జనంసాక్షి):** మదర్ తెరిసా మండల సమైక్యలో గత ఆరు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి సాధారణ బదిలీల్లో భాగంగా కేసముద్రం మండలానికి బదిలీ కావడం జరిగింది. అదేవిధంగా మదర్ తెరిసా మండల సమైక్య ఏపీఎంగా అదర సంధి రాజీరు కే సముద్రం మండలం నుంచి బదిలీ అయి శనివారం రోజున మదర్ తెరిసా మండల సమాఖ్య పర్వతగిరి లో భాద్యతలు స్వీకరించడం జరిగింది . ఈ సందర్భంగా మదర్ తెరిసా మండల సమైక్య సిబ్బంది వివోఏలు ఏపిఎంకి స్వాగతం పలకడం జరిగింది. సీసీలు రమాదేవి రవీందర్ రాజు సుధాకర్ కాంతయ్య, మహిళా రైతు ఉత్పత్తి దారుల కంపెనీ సీఈఓ శ్రీనివాస్ అకౌంటెంట్ రాధిక ఆపరేటర్ అరుణ వివో ఏలు యాక స్వామి సంధ్య కవిత జోష్ణ లావణ్య హాజరు కావడం జరిగింది.

# ఓదేలు స్వంత అన్నా మాకు భూమి విక్రయించాడు

- బాట స్థలాన్ని బర్ల ఫామ్‌గా మార్చుకున్నాడు
- ఆ స్థలాన్ని ఖాళీ చేపించాలని మున్సిపాలిటీ కి పిర్యాదు చేశాం
- ఇందులో ఎమ్మెల్యే కు ఎలాంటి సంబంధం లేదు
- విలేకర్ల సమావేశంలో ముంజూర్ నగర్ భూభాధితుల వెల్లడి



**భూపాలపల్లి, ఆగస్ట్ 2 (జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా ముంజూర్ నగర్‌లో రెండు రోజుల క్రితం కురాకుల ఓదెలు లలిత దంపతులు తను బర్ల కోసం వేసికున్న షెడ్డు తమ భూమిలోనే ఉన్నాయని భూభాధితుల పేర్కొన్నారు. శనివారం భూపాలపల్లి ప్రెస్ క్లబ్‌లో భూమికి సంబందించిన డాకుమెంట్స్ పత్రాలతో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి పత్రలు లేకున్నా తాము కొనుగోలు చేసిన రోడ్డును కబ్జా చేసి ఓదేలు షెడ్డు నిర్మించడని అన్నారు. అయితే ఆ భూమికి సంబంధించి 2010 లొ కొనుగోలు చేసిన దొంతుల వేణుమాధవ్ సర్వే నెంబర్ 192లో అట్టి భూమిని కూరకుల రాజయ్య దగ్గర కొనుగోలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. వేణుమాధవ్ నుండి 2015 లో 31 గుంటల భూమి ని మేకల రమేష్ కొనుగోలు చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకున్నామని అన్నారు. ఆ భూమి కొనుగోలు అగ్రిమెంట్ లో మెయిన్ రోడ్డు నుండి 33 ఫీట్ల దారిని తీసి ఇచ్చారని తెలిపారు. అప్పటి నుండి ఓదేలు దారి భూమిలో బర్ల ఫామ్ వేసుకొని తమను ఇంబందులు గురి చేస్తున్నారని అన్నారు. దింతో జిల్లా ఎస్పీకి, మున్సిపల్ అధికారులకు పిర్యాదు చేయడంతో సరైన సర్వే చేసి అభూమి రోడ్డుకు ,పక్కనే ఉన్న పాఠశాలకు సంబంధించిన రోడ్డు అని నిర్ధారించి,అషెడ్డు ను కులగొట్టాడం జరిగిందన్నారు. అయితే దీన్ని అదును చేసుకొని స్థానిక ఎన్నికల్లో మెప్పు కోసం... కొంతమంది బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి కలిసి కురాకుల ఓదెలు,లలిత దంపతులను తప్పుదోవ పట్టించి ఎమ్మెల్యే ను బాధానాం చేస్తున్నారని అన్నారు. ఆ భూమికి సంబంధించిన దొంతుల వేణుమాధవ్, మేకల రమేష్ ఆ భూమికి సంబంధించిన అన్ని రకాల లింక్ డాక్యుమెంట్లను మీడియా సమావేశంలో చూపించారు.ఈ సమావేశంలో భూభాధితులు టెంట్ రమేష్ రాపర్తి ఆమర్నాథ్, మోగిలి పాల్గొన్నారు.

## ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు



**నర్సంపేట ఆగస్టు 2 (జనంసాక్షి):** నర్సంపేట పాకాల మహిళా బ్యాంకులో స్నేహితుల దినోత్సవం సందర్భంగా అధ్యక్షురాలు పెండెం రాజేశ్వరి. ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ లోకంలో తల్లితండ్రుల తర్వాత స్వచ్ఛమైన ప్రేమను పంచేది స్నేహితులే అని అన్నారు. కష్టసుఖాల్లో తోడుండి మంచి చెడులను ఆలోచింపజేసే స్నేహితులను ప్రతి ఒక్కరు కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా బ్యాంక్ కార్యదర్శి ఇమ్మడి పద్మ, డైరెక్టర్ గొర్రె రాధా. గండు శ్రీదేవి .వనజ. మంజుల .మాణిక్యం. స్పందన .కీసర .విజయతోపాటు పలువురు పాల్గొన్నారు

## ఘనంగా బుగులు వెంకటేశ్వరస్వామి వార కళ్యాణం



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 02 (జనంసాక్షి) :** చిల్పూర్ మండల కేంద్రంలోని చిల్పూర్ గుట్ట శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రోజును పురస్కరించుకొని శ్రీ స్వామి వారి వార కల్యాణము వేద మంత్రోచరణలతో అర్చకులు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆలయ కార్యనిర్వాహణాధికారి బి లక్ష్మీ ప్రసన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి పట్టణాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ధర్మకర్తల మండలి సభ్యులు వేముల వెంకటేశ్వర్లు,గోలి రాజశేఖర్, గణగోని రమేశ్, బిక్షపతి, దేవాలయ ఈవో లక్ష్మీప్రసన్న, సూపరిండెంట్ వెంకటయ్య, జూనియర్ అసిస్టెంట్ కె మోహన్, ప్రధాన అర్చకుడు బ్రాహ్మణపల్లి రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, రికార్డ్ అసిస్టెంట్ వీరన్న, ఆలయ సిబ్బంది విశాల్,కృష్ణా, మహేష్, రాజశేఖర్, అన్నప్రసాద దాతలు కరుణాకర్, ఎల్లయ్య, వల్లేపు రాజమౌళి, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలం వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కాసిపేట ఆగస్టు 2(జనంసాక్షి):** వర్షాకాలంలో వ్యాధులు, జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏమైనా తుమ్ములు దగ్గులు వస్తే వెంటనే వై ద్యులను సంప్రదించాలని మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీశ్ రాజ్ అన్నారు. కాసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. పీహెచ్సీలో అందుతున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, సిబ్బంది హాజరు, రికార్డుల నిర్వహణ, శుభ్రత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ప్రస్తుత సీజన్లో వ్యాపించే డెంగీ జ్వరం, వైరల్ ఫీవర్లు, మలేరియా వంటి వ్యాధుల నివారణ చర్యలను సక్రమంగా అమలు చేయాలని సూచనలు చేశారు. అనంతరం మామిడిగూడెం గ్రామాన్ని సందర్శించి, అక్కడ జరు గుతున్న రాపిడ్ ఫీవర్ సర్వేను, యాంటీ లార్వల్ ఆపరేషన్లు, ఇంటి వద్ద నీటి నిల్వల్లో లార్వాల పరిశీలన, శుభ్రత చర్యలు, స్ప్రేయింగ్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. గ్రామస్థులకు వైద్య సేవలు అందించేందుకు నిర్వహి స్తున్న మెడికల్ క్యాంపును కూడా సందర్శించారు. వర్షాకాలంలో తగిన జాగ్ర త్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఇంటి చుట్టు పక్కల నీరు నిల్వ కుండా చూసుకోవాలని, ఆరోగ్య శాఖ తీసుకుంటున్న చర్యలకు సహకరిం చాలని కోరారు. మండల వైద్యఅధికారి డాక్టర్ శ్రీదివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తులతో రద్దీగా మారిన హేమాచలం





**మంగపేట, ఆగస్ట్ 02 (జనంసాక్షి):** ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల కొండలపై స్వయంభుగా వెలసిన ఆది లక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంకు భక్తులు శనివారం భారీగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం జనసంద్రంగా మారింది. స్వామి వారిని దర్శించుకోవడం కొరకు వివిధ రాష్ట్రాల నుండి సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాల నుంచే కాకు ండా ఇతర జిల్లాల నుంచి భారీ సంఖ్యలో వచ్చారు. ముందుగా చింతా మణి జలధారల వద్ద పుణ్యస్నానాలు ఆచరించి జలాంజనేయ స్వామిని, పంచ ముఖాంజనేయ స్వామిని, రమ సత్యానారాయణ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కొండపై స్వయం భుగా వెలసి విరాజిల్లుతున్న లక్ష్మీ నరసింహ స్వామిని పక్కనే కొలువుదీరిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకు న్నారు. స్వామివారి మూలవిరాటకు ప్రదానార్చకుడు ముక్కామల రాజశేఖ రశర్మ ఆలయ అర్చకులు పవన్ కుమారాచార్యులు, ఏడునూతన ఈశ్వరచంద్ర రామానుజన్ శర్మ, ముక్కా మల వెంకటనారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మలు తిలా తైలాబి షేకాలు చేసి నూతన పట్టు వస్త్రాలు గజ మాలతో సుందరంగా అలంక రించి భక్తులకు దైవ దర్శనాలు గావించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను ఈవో శ్రవణం సత్యనారాయణ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సీతారాములు, నాగార్జున్, మహేష్, పుల్లయ్యలు పాల్గొన్నారు.

# ఒక్క కెమెరా వంద మంది పోలీసులతో సమానం

- ప్రజలందరూ మిషన్ గాంజా గస్తీలో భాగస్వామ్యం అవ్వాలి
- జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**నిర్మల్ బ్యూరో, ఆగస్టు 02,(జనంసాక్షి):** నిర్మల్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి శనివారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల ముఖ్య అతిథిగా హాజరై, 30 సీసీ కెమెరాలను ప్రారంభించారు. అనంతరం హనుమాన్ మందిరం దర్శించుకుని ప్రత్యేకంగా పూజలు నిర్వంచారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.సీసీ కెమెరాలు నేరాల నివారణకు ప్రధాన ఆయుధం. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం. ప్రతి వీధి, ప్రతి మూలలో నిఘా పెంచేందుకు వీటి పాత్ర కీలకం. జిల్లాలో ఇప్పటికే ప్రజల సహకారంతో 10,000 సీసీ కెమెరాలు ఏర్పాటు చేయగా, ఇవన్నీ జియోట్యాగింగ్ ద్వారా కమాండ్ కంట్రోల్ కేంద్రానికి అనుసంధానించాం అని పేర్కొన్నారు.పట్టణం లోని ప్రధాన ప్రాంతాల పై సీసీ కెమెరాల నిఘాను మరింత పటిష్ఠం చేస్తాము. ఇప్పటికే పట్టణం లోని బస్టాండుల్లో,ఆలయాల వద్ద, మసీదుల వద్ద, మార్కెట్ ల వద్ద, ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాల్లో మరియు ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల నిఘా విసృతం చేశాము. భవిష్యత్తు లో కూడా ఇంకా సీసీ కెమెరాల నిఘాను కట్టుదిట్టం చేస్తాము అని తెలిపారు.జిల్లాలో మిషన్ గాంజా గస్తీ కార్యక్రమం లో భాగంగా కాలనీలో మీ చుట్టూ పక్కన ఎవరైనా, ముఖ్యంగా యువత గంజాయి గాని, తెల్లకల్లుకి బానిస అయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.అనంతరం శ్రీనగర్ కాలనీవాసులకు అభినందనలు తెలుపుతూ



ఒకేసారి 30 కెమెరాలు ప్రారంభించడం చాలా గొప్పదనం అని వర్ణించారు.ఇదే స్పూర్తి తో భవిష్యత్తులో మరిన్ని కాలనీలు ఈ నమూనాను అనుసరించాలని పిలుపునిచ్చారు.కాలని వాసులు మాట్లాడుతూ.జిల్లాలో ఎస్పీ చేసే కార్యక్రమాలను ప్రస్తావించారు, రాష్ట్రంలో ఏ జిల్లాలో కూడా లేనటువంటి కొత్త కార్యక్రమాలయిన పోలీస్ అక్క, నారిశక్తి, శివంగి మహిళ9 బృందం ,మిషన్ గాంజా గస్తీ కార్యక్రమాలు చాలా అద్భుతంగా ఉన్నాయి అని కొనియా డారు .ఈ కార్యక్రమంలో పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, ఎస్సైలు సంజీవ్, సందీప్, అజయ్, మహిళ ఎస్ఐ శ్రావణి, ఇంకా ఇతర పోలీసు సిబ్బంది,కాలని అధ్యక్షులు భాను చందర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## నిర్మల్లో కోతుల బెడద పట్టించుకోని అధికారులపై మానవ హక్కుల కమిషన్కు ఫిర్యాదు



**నిర్మల్ రూరల్, ఆగస్టు 02,(జనంసాక్షి):** నిర్మల్ పట్టణంలో కోతుల బెడదపై మున్సిపల్ అధికారులు, జిల్లా కలెక్టర్ జిల్లా అటవీ శాఖల నిర్లక్ష్యం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఉందనిఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు... ఈ విషయమై ఆయన తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్కు పిర్యాదు చేశారు.నిర్మల్ పట్టణంలో కోతుల బెడద విపరీతంగా పెరిగిపోయింది. ఈ సమస్య కారణంగా చిన్నారులు, వృద్ధులు బయటకు వెళ్లాలంటే భయపడు తున్నారని,ఈ సమస్య తీవ్రతపై గతంలో మున్సిపల్ కమిషనర్, జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసినప్పటికి., ఏ ఒక్క అధికారి కూడా కోతుల నియంత్రణకు, నిర్మల్ పట్టణంలో కోతుల పునరావాసం కేంద్రం, చించోలి (బి) పట్టణంలో ఉన్నప్పటికి, ఎలాంటి చర్యలు తీసుకోలేదని నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకొని ప్రజలకు రక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మానవ హక్కుల సంఘం తెలంగాణ స్టేట్ చైర్మన్. సలీం, మానవ హక్కుల సంఘం నిర్మల్ జిల్లా చైర్మన్ శ్రీనివాస్, సమాచారహక్కు చట్ట పరిరక్షణ కమిటీ నిర్మల్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్, అబ్దుల్ సాదిక్ పాల్గొన్నారు.

## హరిహర క్షేత్రంలో ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు



**నిర్మల్ రూరల్,ఆగస్టు2(జనంసాక్షి):** శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని హరిహర క్షేత్రంలో శనివారం ఘనంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.108 పీటలతో నిర్వహించిన సత్యనారాయణ స్వామి వ్రతంలో అనేక మంది దంపతులు పాల్గొన్నారు.జిల్లాలోని పరిసర ప్రాంతాల నుండి భక్తులు ఆలయానికి విచ్చేసి సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా సత్యనారాయణ స్వామి వ్రతాలతో శోభాయ మానంగా విరజిల్లింది.భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని ఆచరించి స్వామివారి కృపకు పాత్రులయ్యారు.అనంతరం ఆలయ ధర్మకర్తలు అల్లోల వినోద ,మురలీధర్ రెడ్డి,గురు స్వామి మూర్తి ఆధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులతో పాటు ఆలయ కోశాధికారి వేణుగోపాల్ రెడ్డి,గురు స్వాములు దేవేందర్, యువరాజ్,బద్రి శ్రీనివాస్,ఆనంద్,శంకర్, పాల్గొన్నారు

## దాతల సాయం మరువలేనిది : గడ్డి శ్రీనివాస్

- సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన రాధా స్టీల్ కంపెనీ



**మంగపేట ఆగస్టు 02(జనంసాక్షి):** పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా సహాయ సహకారాలను అందచేస్తున్న ప్రతి ఒక్క దాతలకు పాఠశాల తరఫున రుణపడి ఉంటామని వారి సేవలను ఎన్నడు మరువలేమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్ అన్నారు. శనివారం పాఠశాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని వంగేటి వెంకటరెడ్డి నీ కోరగా వెంటనే స్పందించి రాధా స్టీల్ కంపెనీ వారైనా అశ్విన్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు 35 వేల రూపాయల విలువగల సీసీ కెమెరాలను బహుకరించడం సంతోషకరమని వారన్నారు. ఈ సందర్భంగా పాఠశాల తరఫున అశ్విన్ కుమార్,వెంకటరెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడ్డి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు ప్రసాద్, నరసింహారావు, రవీందర్, రాజేశ్వ రరావు, నాగలక్ష్మి, భూలక్ష్మి, మౌలాలి, నాగమ్మ అలాగే గ్రామస్తులు వంగేటి వెంకటరెడ్డి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

- నివాళులర్పించిన బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న



**చెన్నారావుపేట, ఆగస్టు 2 (జనంసాక్షి):** మండలంలోని అక్కల్ చెడ గ్రామంలో బిఆర్ఎస్ కార్యకర్త కేశబోయిన పోతరాజు అనారోగ్యంతో మృతి చెందాడు. అతని మృత దేహంపై బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాల్నె వెంకన్న పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతిని వ్యక్తం చేశారు.ఆయన వెంట క్లస్టర్ ఇంచార్జి తూటి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు దోని రామచంద్రు, మండల ప్రచార కార్యదర్శి భూక్య కిషన్, మండల నాయకులు, కవి ములుక సాంబయ్య, మండల కార్యవర్గ సభ్యు లు గట్ల కిష్టయ్య, బాదావత్ బద్రు, కృష్ణ, గుర్రాల బిక్షపతి, ముత్యం రాములు, లావుడియా దేవ్ సింగ్, నాయిని యాదగిరి, గోవిందు, శ్రీకాంత్,పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల కార్యవర్గ ఎన్నిక



**భూపాలపల్లి, ఆగస్ట్ 2 (జనంసాక్షి):** పురపాలక సంఘం భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయంలో , మున్సిపల్ కార్మికుల కార్యవర్గం ఎన్నికల నిర్వహించగా అధ్యక్షుడిగా సంకటి సదయ్య, బిల్ కలెక్టర్ అధ్యక్షునిగా, కల్లేపల్లి తిరుపతి, ఉపాధ్యక్షునిగా నగవత్ రాజేందర్ (బద్రి) ప్రధాన కార్యదర్శిగా, క్యాషియర్ రాపర్తి జంపయ్య, గౌరవ అధ్యక్షులు బండారి బాబు, నన్నపు ప్రకాష్, ముఖ్య సలహాదారులు ఓరుగంటి రాజేందర్, జనగాని వెంకటేశ్వర్లు , సభ్యులుగా అల్లూరి మంజుల, ఏకు సునీత అంతడుగుల సతీష్ లను ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా మున్సిపల్ కమిషనర్ బిర్రు శ్రీనివాస్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు గెలుపొందిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కార్మికులందరూ ఎన్నిక కాబడిన వారు వారిని ఎన్నుకున్నందుకు కార్మికులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## తాడిచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**మల్హర్, ఆగస్టు 02(జనంసాక్షి):** భూపాలపల్లి జిల్లా మాలహర్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం ఆకస్మికంగా సందర్శించి వివిధ విభాగాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రోగులతో మాట్లాడి అందిస్తున్న వైద్యం, మందుల లభ్యత, సిబ్బంది హాజరు, వైద్య సేవలు గురించి ప్రజల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల స్టాక్, శానిటేషన్ పరిస్థితులు, రికార్డుల నిర్వహణ, ఓపి రిజిస్టర్ అంశాలను సమీక్షించారు. ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, సిబ్బంది సమయానికి హాజరవుతున్నారా? రోగులకు తగిన వైద్యం అందించబ డుతుందా అనే అంశాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, పిచ్చి మొక్కలు తొలగించి మొక్కలు నాటాలని ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్ , విజయలక్ష్మి,మాజీ ఎంపిపి చింతలపల్లి మాలహల్ రావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి నాయకులు



**చెన్నారావుపేట, ఆగస్టు 2(జనంసాక్షి):** మృతుడి కుటుంబాన్ని బిజెపి నాయకులు పరామర్శించారు. మండలంలోని అక్కల్ చెడ గ్రామానికి చెందిన కేశబోయిన పోతరాజు అనారోగ్యంతో మృతి చెందాడు. శనివారం అతని మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ బూత్ అధ్యక్షులు పడిదం హరికృష్ణ, కోరె మల్లయ్య, సంకెళ్ళ ఉప్పలయ్య, ముత్యం వీరస్వామి, కరెడ్ల గణేష్, బాదావత్ సంతోష్ నాయక్, లావుడ్య శివ, తేజావత్ భద్రు, ఇస్లావత్ భద్రు, రాజేందర్, తేజావత్ స్వామి, గుగులోతు భానుప్రసాద్, గోవిందు, ముత్యం రాజు, పెండ్యాల యాకయ్య, కార్యకర్తలు నాయకులు, పాల్గొన్నారు.

## ఐసిటిసి ఆధ్వర్యంలో అవగాహన



**ఖానాపూర్ ఆగస్టు 02 (జనంసాక్షి):** నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినులకు ఐసిటిసి ఆధ్వర్యంలో వ్యాధులు వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. శనివారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వైద్య సిబ్బంది విద్యార్థులకు అవగాహన కల్పించారు. రోగులకు ప్రభుత్వం ద్వారా ప్రభుత్వాసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ప్రయోజనాలపై వివరించారు. అలాగే కౌమార దశలో వచ్చు మార్పులు, సమస్యలు వాటి నివృత్తి మార్గాలపై సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి ఐసిటిసి కౌన్సిలర్ రామ్ చందర్, టీబి సూపర్వైజర్ వేణుగోపాల్, అన్వర్, ప్రిన్సిపల్ కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్ వారోత్సవాలు వారోత్సవాలు జయప్రదం చేయండి

- డా. శశికాంత్




**నిర్మల్ రూరల్, ఆగస్టు 02(జనంసాక్షి):** నిర్మల్ జిల్లాలో రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని వారం రోజులపాటు రక్షాబంధన్ వారోత్సవాలు నిర్వహిస్తున్నాని స్వప్న హాస్పిటల్ వైద్యులు శశికాంత్ పేర్కొన్నారు. వారోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను నిర్మల్‌లోని ప్రెస్ క్లబ్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. 6 నుంచి 10వ తరగతి విద్యార్థు లకు సుమారు లక్ష కరపత్రాలను పంపిణీ చేసేందుకు ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరు గాయత్రి మంత్రాన్ని పఠిస్తూ, కోటి హనుమాన్ చాలీసా పారాయణంలో పాల్గొనాలన్నారు. నేటి సమాజం లో యువత చెడుదారిలో నడుస్తున్న తరుణంలో వారిలో మార్పు తీసుకు వచ్చేందుకే ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన శేట్ పల్లి అరుణ్ శర్మను ఆయన అభినందించారు. ఇందులో సాదం ఆనంద్, కత్రోజ్ అశోక్ చారి, తదితరులు ఉన్నారు.

## ఆరోగ్యమే మహా భాగ్యం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు



**భూపాలపల్లి, ఆగస్ట్ 2 (జనంసాక్షి):** కోర్టులో పనిచేసే న్యాయవాదులు, ఉద్యోగులు ఆరో గ్యంపట్ల శ్రద్ధ వహించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి. హెచ్. రమేష్ బాబు అన్నారు. అడ్వొకేట్స్‌బార్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో కోర్టు ప్రాంగణంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి మాట్లాడుతూ ఆధునిక యుగంలో బిజీ జీవితాలను గడుపుతున్న తరుణంలో ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని సూచిం చారు. బి.పి, షుగర్, ఈ.సి.జి ,కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా సీనియ ర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజ్ , అడ్వొకే ట్స్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి. శ్రీనివాస చారి , ప్రధాన కార్యదర్శి వి. శ్రవణ్ రావు , చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అని తావ ని , మేడికవర్ హాస్పి టల్, శరత్ కంటి హాస్పిటల్ డాక్టర్లు వారి సిబ్బంది, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

# ఎన్‌సిసి శిబిరంలో డాఫోడిల్స్ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

- డాఫోడిల్స్ (సిబియస్‌ఈ) పాఠశాల చైర్మన్ చింతల నరేందర్



**నర్సంపేట. ఆగస్టు 2 (జనంసాక్షి):** వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఇటీవల నిర్వహించిన పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ గ్రూప్ ఆధ్వర్యంలోని కంబెండ్ అన్యువల్ ట్రైనింగ్ క్యాంప్ 6లో డాఫోడిల్స్ పాఠశాల విద్యార్థులు అసాధారణ ప్రతిభను కనబరిచి ప్రశంసలు అందుకున్నారు. ఈ క్యాంప్‌ను కల్నల్ ఎస్.ఎస్. రామదురై నేతృత్వంలో విజయవంతంగా నిర్వాహించుకొని పది రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా కార్యక్రమంలో డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ)పాఠశాలకు చెందిన 9 మంది విద్యార్థులు పాల్గొని, వివిధ రంగాల్లో తమ సామర్థ్యాన్ని చాటారు. ముఖ్యంగా డ్రిల్ పరేడ్, సెక్షన్ ఫార్మేషన్, యుద్ధ విన్యాసాలు, ఫీల్డ్ క్రాఫ్ట్, షాక్ క్లాసులు, రిపబ్లిక్ డే స్పెషల్ ట్రైనింగ్ వంటి విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చారు. ఈ సందర్భంగా డాఫోడిల్స్ (సి.బి.యస్.ఈ)పాఠశాల చైర్మన్ చింతల నరేందర్. ఆధ్వర్యంలో విద్యార్థులకు అభినందనలు తెలియజేస్తూ, ప్రోత్సాహక కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...మా విద్యార్థులు కేవలం పాఠశాల విద్యలోనే కాదు, జాతీయ స్థాయిలో భద్రతా వ్యవస్థకు అవసరమైన శిక్షణలోనూ అద్భుతంగా రాణిస్తున్నారు. ఎన్సీసీ శిక్షణ ద్వారా వాళ్లలో నాయకత్వ లక్షణాలు, సమయపాలన, జాతీయత పట్ల పెరిగింది అని ఈ శిక్షణలో భాగంగా విద్యార్థులు ఆయుధ వినియోగం, వ్యూహాత్మక దాడుల విధానాలు, శత్రు శిబిరాల ధ్వంసం వంటి ప్రాక్టికల్ ట్రైనింగ్‌ను కూడా పొందరిని.మా పాఠశాల విద్యార్థులు ఎన్‌సిసిలో ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడెట్స్ తో సేవ కార్యక్రమలు చేసేందుకు మా పాఠశాల ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది చైర్మన్ చింతల నరేందర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సాయి కీర్తన రోహిత్ , ప్రధానోపాధ్యా యులు అజీముద్దీన్, ఉప ప్రధానోపాధ్యాయులు సి. హెచ్ రీటా, హెచ్.ఆర్.డి విజయలక్ష్మి, ఎన్‌సిసి కేర్‌టెకర్ వెంకటరత్నం, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

- బిఎంఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పానీ శ్రీనివాస్



**భూపాలపల్లి , ఆగస్ట్ 2 (జనంసాక్షి):** సింగరేణి కార్మికులకు అధికార యూనియన్లు అధికార పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని , సింగరేణి బొగ్గు పరిశ్రమల పరిరక్షించాలని ఉద్దేశంతో . భూపాలపల్లి ఏరియా కేటీకే 6 ఇంక్లైన్ లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ పిట్ కార్యదర్శి పునీత్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా , ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా అప్పాని శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ , బ్రాంచి ఉపాధ్యక్షులు వెలబోయిన సుజెందర్ హాజరై మాట్లాడుతూ.. సింగరేణి బొగ్గు పరిశ్రమల రక్షణ కోసం చేపట్టిన ఉద్యమానికి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలి అనీ పిలుపునిచ్చారు.సింగరేణిలో గుర్తింపు ,ప్రాతినిధ్య సంఘాలు , అదేవిధంగా కోల్ బెల్ట్ శాసనసభ్యులు ఎన్నికల్లో కార్మికులకు ఇచ్చిన హామీల అమలు కోసం 2 సంవత్సరాల నుండి కార్మిక సమస్యలను మాట్లాడకుండా విస్మరించాయి. సింగరేణిలో రాజకీయ జోక్యం కూడా పెరిగిపోతుందని అన్నారు. ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ . సింగరేణి కార్మికుల మారుపేర్ల సమస్య పరిష్కారం ద్వారా విజిలెన్స్ కేసుల శాశ్వతంగా పరిష్కారం చేయడం, మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ కోల్ బెల్ట్‌లో నిర్మించడం, కార్మికుల స్వంత ఇంటి కళ, రెండు గుంటల స్థలం ఇప్పించుట, అన్ని క్యాటగిరిల కార్మికులకు మెరుగైన క్యాడర్ స్కిం లు అమలుచేయడం, నూతన బొగ్గు గనులు సింగరేణికి తీసుకరావడం, సింగరేణిలో కారుణ్య నియామకాల ద్వారా నూతన ఉద్యోగాల కొనసాగింపుతోపాటు ,సింగరేణి లో నూతన ఉద్యోగాల నోటిఫికేషన్‌లు ఇవ్వడం , సింగరేణి పబ్లిక్ సెక్టర్ సంస్థను పరిరక్షించడం కోసం ప్రభుత్వ బకాయిలు సకాలంలో చెల్లించి సంస్థను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి రేణికుంట్ల మల్లేష్ , రాసకట్ల నరసింహారావు , శ్రవణ్ కుమార్ ,పంద్రాల మల్లేష్ బ్రాంచి నాయకులు సింగరేణి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం సతీష్ రెడ్డి



**కడెం ఆగస్టు 2 (జనంసాక్షి):** ప్రజా పాలనలో భాగంగా కడెం మండలంలోనీ కొండుకూర్ గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకి గ్రామ పంచాయతీ కార్యాలయం లో గ్రామ సెక్రెటరీ అరుణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్ రెడ్డి ల ఆధ్వర్యంలో శనివారం రోజున రేషన్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ నాయకులు సతీష్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వ పాలనలో 10 సంవత్సరాలు పాలించినప్పటికీ అర్హులైనకి ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డులు ఇవ్వక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు, కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఆరు గ్యారంటీలతో పాటు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తూ ప్రజల మన్ననను పొందుతూన్న ఏకైక నిజమైన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలు చెప్పేది కాదని చేతల్లో చేసి చూపెట్టేది అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ ప్రజలు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఏరియా అధికారులతో జిఎం సమీక్ష సమావేశం



**శ్రీరాంపూర్ (జనంసాక్షి):** ఏరియా సింగరేణి జిఎం కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏరియా అధికారులతో జిఎం శ్రీనివాస్ శనివారం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.గత నెల సాధించిన ఉత్పత్తి,ఉత్పధకతను సాధించిన లక్ష్యాలను సమీక్షించి,ఆగస్టు నెలలో కంపెనీ నిర్దేశిత లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి అధికారి కృషి చేయాలని,రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పదకతను సాధించడానికి తగిన ప్రణాళికలు వేసుకొని ముందుకు వెళ్లాలని,గనులలో యంత్రాల వినియోగం వంద శాతం ఉండడానికి ప్రయత్నించాలని ఉపరితల గనులలో ఓబి కాంట్రాక్ట్ కంపెనీ వారు నిర్దేశిత రోజువారి లక్ష్యాన్ని సాధించాలని దానికి అనుగుణంగా ప్రణాళికలు వేసుకోవాలని జిఎం అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు రాజేందర్,శ్రీధర్,రవి కుమార్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర రెడ్డి,డిజిఎంలు అనిల్ కుమార్, రాజన్న,ఆనంద్ కుమార్,మల్లయ్య,ఏరియా రక్షణ అధికారి విజయ్ కుమార్,సర్వే అధికారి నర్సింగరావు,పర్చేస్ అధికారి చంద్రశేఖర్,ఎస్ఇ సి. హెచ్.పి చంద్రలింగం, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, సెక్యూరిటీ విభాగాధిపతి జక్కా రెడ్డి, డాక్టర్ మురళీధర్, ప్రాజెక్టు ఇంజనీర్లు, గ్రూప్ ఇంజనీర్లు వివిధ గనుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## డిబిఎం 55 కెనాల్ పూడికతీత పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రాయపర్తి,ఆగస్టు 2(జనంసాక్షి):** మండలంలోని తిరుమలాయపల్లి గ్రామ సమీపంలోని మంచినీళ్ల చెరువులోకి వచ్చే డి.బి.ఎం 55 కెనాల్ పూర్తిగా కూడిపోయి పిచ్చి మొక్కలతో ముళ్ళపొదలతో కూరుకుపోగా,నీటిపారకంతో ఇబ్బందులు వస్తున్నాయని రైతులు ఎమ్మెల్యేకు వినతి చేయగా స్పందించి పూడికతీత పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ నాయకులు రైతులకు ఏదో మేలు చేసినట్టుగా గొప్పలు చెప్పడం తప్ప,రైతులను ఏనాడు పట్టించుకోలేదని పట్టించుకున్నట్లయితే కాలువలు ఈ విధంగా ఉండేవి కావని,ఎప్పటికప్పుడు ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహి ంచి,కూడిపోయిన కాలువలను పునరుద్ధరించడానికి బడ్జెట్ అంచనాలు వేశామని అన్నారు.రైతులను రాజులుగా చెయ్యడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. నియోజకవర్గ అభివృద్దె ధ్యేయంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ మండలానికి కోటి రూపాయలు మంజూరు అయ్యాయని నియోజకవర్గంలో కొన్ని గ్రామాల్లో మా సొంత ఖర్చులతో పుడికతీత పనులు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహ సీల్దార్ శ్రీనివాస్ ,మండల పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హామ్య నాయక్,మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి,వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి,కృష్ణ మాచార్యులు ,ఉల్లెంగుల



నరసయ్య,ఆకుల సురేందర్ రావు,వనజారాణి,ముద్రబోయిన వెంకటేశ్వర్లు ,చెవ్వు కాశీనాథం,మల్యాల నరసింహమూర్తి,ఎండి అఫ్రోజ్ ఖాన్ ,ఎండి రఫీ,పీరని ప్రవీణ్,ఎండి అజహారుద్దీన్,గబ్బెట బాబు,కంజర్ల ఎల్లయ్య ,గూగు లోతు యాకుబు నాయక్,రామా నాయక్ పాల్గొన్నారు.

## భూకబ్జాకి పాల్పడిన ఇద్దరి వ్యక్తులు అరెస్టు




**భూపాలపల్లి, ఆగస్ట్ 2 (జనంసాక్షి):** భూపాలపల్లి పట్టణంలోని కొంపెల్లి శివారులో 8 ఇంక్లైన్ మైన్ దారి పక్కన గల సర్వే నెంబర్ 172లో భూమి లేకపోయినా భూమి ఉన్నట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించిన ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. కొంపెల్లి శివారు సర్వేనెంబర్ 172 లో తనకు భూమి లేకపోయినా భూమి ఉన్నట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించిన రామోజు మహేందర్ తండ్రి జనార్ధన్, వయసు: 53 సంవత్సరాలు, నివాసం: గోపాలపూర్ ,హనుమకొండ అనే వ్యక్తి భూపాలపల్లి చెందిన భూక్య సురేష తండ్రి సమ్మయ్య, 31 సంవత్సరములు అనే అతనికి 20 గుంటలు అమ్మినట్లుగా తప్పుడు పత్రాలు సృష్టించి తనని బెదిరిస్తున్నారని కోనారి రవీందర్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి నివాసం భూపాలపల్లి అనే వ్యక్తి ఫిర్యాదు చేయగా అట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ అనంతరం అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టినట్లుగా భూపాలపల్లి పట్టణ సీఐ నరేష్ కుమార్ తెలిపినారు. ఈ క్రమంలో ఎవరైనా భూకబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, అవసరమైతే పిడి యాక్ట్లు కూడా పెడతామని తెలిపినారు.

## ప్రభుత్వ నిర్ణయనికి వ్యతిరేకంగా ధర్నా



**లింగాల ఘణపురం, ఆగస్టు2(జనంసాక్షి):** బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో బీసీలలో 10 శాతం ముస్లింలను చేర్చబడడం వలన ప్రభుత్వ నిర్ణయనికి వ్యతిరేకంగా హైదరాబాద్లో చేబట్టిన ధర్నాకు బీజేపీ ఓబీసీ మోర్చా నాయకులు శనివారం వెళ్లడం జరిగింది. ఈ ధర్నా లో బీజేపీ ఓబీసీ మోర్చా జనగామ జిల్లా అధ్యక్షులు బాల్నే శ్రీనివాస్ గౌడ్ ,ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చౌదర్పెల్లి సతీష్, మంజరి శ్రీనివాస్, బీజేవైఎం ప్రోటోకాల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ దూసరి విజయ్ ,ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ద్యవర రాజు, జనగామ టౌన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు గోధుమల అశోక్,ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి మరికొక్కుల ప్రశాంత్ ,చిల్పూర్ మండల ఉపాధ్యక్షులు కాదుగయ రమేష్, ఓబీసీ మోర్చా చిల్పూర్ మండల అధ్యక్షులు ఉరడి రాజు, లింగాల గణపురం మండలం ప్రధాన కార్యదర్శి గణేష్, లింగాల గణపురం ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు హరీష్ లు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

- నివాళులర్పించిన కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకట్ రెడ్డి



**చెన్నారావుపేట, ఆగస్టు 2 (జనంసాక్షి):** మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన మేడి సాయిలు అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంచ ప్రభాకర్, సొసైటీ డైరెక్టర్ మజ్జిగ రాంబాబు, ఉప్పరి వీరస్వామి, అబ్బదాసి యాకయ్య, ఉప్పరి కొమురయ్య, మహేందర్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ కన్నం కుమార్, పెరుమాండ్ల గణేష్, కంచ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

### మృతురాలి కుటుంబానికి బియ్యం

## అందజేసిన ఇల్లందుల రాజనారాయణ



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 02 (జనంసాక్షి):** స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 15 వ వార్డ్ లో సింగపురం బుచ్చమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ ఇల్లందుల ప్రతాప్ కుమారుడు ఇల్లందుల రాజనారయణ శని వారం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యం అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సింగపురం రమేష్ కుమార్, గట్టు చిరంజీవి, గట్టు వినయ్, గట్టు మురళి, బస్కుల రవి, మెడ మహేష్, నీరటి రంజిత్,గుండె వెంకటస్వామి,సింగపురం రాజేం దర్, కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ను సన్మానించిన పోలేపల్లి రంజిత్ రెడ్డి



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 02 (జనంసాక్షి):** జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ జన్మదినం సందర్భంగా జిల్లా కేంద్రంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో చిల్పూర్ మండలంలోని మల్కాపూర్ గ్రామా నికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు పోలేపల్లి రంజిత్ రెడ్డి శనివారం రోజున జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా ను శాలువాతో ఘనంగా సన్మానించి,పూలమొక్క అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పొలెపల్లి రంజిత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు నామాల మల్లేష్ , పసుల వెంకటేష్ , నామాల రవిపాల్గొన్నారు.

## మహదేవపూర్ ఎంపీడీవోగా ఏ రవీంద్రనాథ్



**మహదేవపూర్ ఆగస్టు 2 (జనంసాక్షి):** మహదేవపూర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా ఏ రవీంద్రనాథ్ బాధ్యతలు చేపట్టినారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు. సన్మానించిన సిబ్బందికి ఎంపీడీవో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ ప్రసాద్ ,ఎపిఓ సునీత, గ్రామపంచాయతీలపాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటాం

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జి సింగపురం ఇందిరా



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 02 (జనంసాక్షి):** నియోజకవర్గంలో ఎవరు ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గ ఇంచార్జీ సింగపురం ఇందిరా అన్నారు. స్టేషన్ఘన్పూర్ మున్సిపాలిటీ పరిధి లోని ఎస్సీ కాలనీకి చెందిన సింగపురం బుచ్చమ్మ ఇటీవల మృతి చెందడం జరిగింది. విషయం తెలుసు కున్న నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిరా తను అందుబాటులో లేనప్పటికీ కార్యకర్తలతో 50 కిలోల బియ్యాన్ని శనివారం మృతురాలి కుటుంబసభ్యులకు అందజేశారు. వారికుటుంబ సభ్యులతో ఫోన్లో మాట్లాడి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మృతులకుటుంబ సభ్యులుఎవరు అధైర్యపడవద్దని భరోసా కల్పించారు. మృతుల కుటుంబాలకు ఎల్లవేళలా అండదండగా ఉంటామని ఇందిరా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వద్లూరి మౌనిక , జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సింగపురం నాగయ్య,ఎంపీటీసీల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు సింగపురం దయాకర్, నాయకులు సింగపురం ప్రతిష్, మరపాక వెంకటేష్, సింగపురం రాజేందర్, సింగపురం ఎల్లేష్ పాల్గొన్నారు.

## కేసుల విచారణలో పోలీసు జాగిలాలు కీలకం

- జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్



**భూపాలపల్లి, ఆగస్ట్ 2 (జనంసాక్షి):** పోలీసు శాఖలో వివిధ కేసుల విచారణలో పోలీసు జాగిలాల సేవలు కీలకమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు జాగిలాల కోసం నూతన గదులను ఎస్పీ , పోలీసు అధికారులతో కలిసి ప్రారంభించారు. అనంతరం జాగిలాలు ఎస్పీకి గౌరవం అందజేశాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. జిల్లాలో పోలీసు జాగిలాల సౌకర్యార్థం నూతనంగా నాలుగు గదులను ప్రారంభించి నట్లు తెలిపారు. పేలుడు పదార్థాలు కనుక్కోవడం, హత్య కేసులను చేధించడం, మాదక ద్రవ్యాలను, దొంగలను పసిగట్టడం వివిధ కేసుల విచారణలో పోలీసు జాగిలాల సేవలు వినియోగిస్తామన్నారు. జాగిలాలకు ప్రతిరోజు వ్యాయామం చేయించడంతో పాటు, మెనూ ప్రకారం ఆహారం అందిస్తూ ఆరోగ్యవంతంగా ఉండేలా చూడాలని డాగ్ స్క్వాడ్ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఏ నరేష్ కుమార్, డిఎస్పిలు సంపత్ రావు, నారాయణ నాయక్, ఇన్స్పెక్టర్లు నరేష్, నగేష్,కిరణ్, రత్నం, సబ్ ఇన్స్పెక్టర్ నరేష్, రమేష్ , వెంకటేశ్వర్లు, డాగ్ హ్యాండ్లర్స్ శ్రీధర్ పాల్గొన్నారు.

### మద్యం మత్తులో వాహనం నడిపి

## వ్యక్తి మృతికి కారణమైన నేరస్తుడు అరెస్ట్




**నిర్మల్ టౌన్, ఆగస్టు 02,(జనంసాక్షి):** ఇటీవల పట్టణంలోని బంగల్ పేట చెరువు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడి మృతికి కారణమైన ఘటనపై నిర్మల్ పట్టణ పోలీసులు చర్యలు చేపట్టారు.వివరాల్లోకి వెళ్తే, వెంకటాద్రి పేట్‌కు చెందిన సల్ల అభికేష్ అనే యువకుడు తన స్నేహితుడితో కలిసి స్కూటీపై స్వగ్రామానికి వెళ్లుతున్న సమయంలో, బంగల్ పేటకు చెందిన బైండ్ల స్వామి ఏ అవినాష్ అనే వ్యక్తి తన పల్సర్ బైక్‌ను మద్యం మత్తులో నిర్లక్ష్యంగా నడిపి అభికేష్ స్కూటీకి ఎదురుగా ఢీకొట్టాడు.ఈ ఘటనలో అభికేష్ తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీనికి సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరిపిన నిర్మల్ పట్టణ పోలీసులు, నేరస్తుడిని అరెస్టు చేసి శనివారం న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించామని పట్టణ సిఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## వ్యవసాయ పథకాలపై రైతులకు అవగాహన కార్యక్రమం




**నిర్మల్ బ్యూరో,ఆగస్టు2(జనంసాక్షి):** నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని బావాపూర్, సింగపూర్,రాజుర గ్రామాల్లో బ్యాంకు అధికారులు శనివారం రైతులకు వ్యవసాయ సంబంధిత పథకాలపై అవగాహన కలిగేలా కార్యక్రమం నిర్వహించారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించి పంట రుణాలకు సంబంధించి వివరాలన్నింటిని రైతులకు అర్థమయ్యేలా వివరించారు.ఖానాపూర్, పెంబి పరిసర ప్రాంతాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,తెలంగాణ గ్రామీణ బ్యాంకు వారి ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగపడేలా కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి సహకారం అందిస్తామని లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమాలలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజరు నరసింహారెడ్డి, శాస్త్రవేత్తలు ,వ్యవసాయ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన

### మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్



**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 02 (జనంసాక్షి):** క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఇటీవల మరణించిన, అనారోగ్య బారిన కుటుంబాలని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ శనివారం పరామర్శించారు. మాజీ కో ఆప్షన్ సభ్యులు రజియా బేగం భర్త అనారోగ్యంతో మృతి చెందగా ఆమెను పరామర్శించి ధైర్యం చెప్పారు. అలాగే మాజీ ఎంపీటీసీ కంది రాజనర్సక్క మృతి చెందగా ఆమె కుమారుడు క్రాంతి కుమార్‌ను పరామర్శించి రాజనర్సక్కకు నివాళులు అర్పించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకుడు మాజీ ఎంపీటీసీ బొమ్మ భూమయ్య గౌడ్ తాటి చెట్టుపైపై ప్రమాదవశాత్తు క్రింద పడటంతో తీవ్ర గాయాల పాలై ఇంటి వద్దనే ఉంటున్న విషయం తెలుసుకొని ఆయనను పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ నాయకులు ఉన్నారు.

## ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన రవి



**నల్లబెల్లి, ఆగస్టు 02(జనంసాక్షి):** నల్లబెల్లి మండల నూతన ఎంపీడీవోగా పసరకొండ రవి శనివారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ ఎంపీడీవో గా విధులు నిర్వర్తించిన నర్సింహమూర్తి ఇటీవల పదవి విరమణ పొందగా అతని స్థానంలో రవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా నూతన ఎంపీడీవో రవికి కార్యాలయ సిబ్బందితో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

## మహిళ రెస్క్యూ టీం మెంబర్స్‌ను సన్మానించిన

- ఏరియా జిఎం రాజేశ్వర్ రెడ్డి



**భూపాలపల్లి, ఆగస్ట్ 2 (జనంసాక్షి):** నేషనల్ సిఎంబిసి టీవీ వారు నిర్వహించిన ఫ్యూచర్ ఫిమేల్ ఫార్వర్డ్ కలెక్టివ్ అనే కార్యక్రమంలో రెస్క్యూ ట్రెయిన్డ్ పర్సన్స్ గా భూపాలపల్లి ఏరియా నుండి కేటీకే 5 ఇంక్లైన్ భూగర్భ గనిలో ఎంజిటీ లు గా ఉద్యోగం చేస్తున్న లక్కం స్వాతి మరియు ఎం. అనూషను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి శాలువాతో సన్మానించడం జరిగింది. జిఎం మాట్లాడుతూ . 136 సంవత్సరాల సింగరేణి సంస్థ లో మొట్టమొదటి రెస్క్యూ టీం ను తయారు చేయడం జరిగిందని, అందులో భూపాలపల్లి ఏరియా నుండి సిఎం బిసి చానల్ వారు ఎంపిక చేసి సన్మానించడం చాలా సంతోషమని, గర్వకారణం అని ఇలాగే రెస్క్యూలో సంస్థకు వీరి సేవలు చాలా అవసరమని, మహిళలందరూ వీరిని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని జి ఏం తెలిపారు.

## హెూమ్ బెస్ట్ ఎడ్యుకేషన్ కిట్ పంపిణీ



**ఏటూరునాగారం,ఆగస్టు 02(జనంసాక్షి):** మండలం లోని రాంపూర్ గ్రామానికి చెందిన తోలెం జీవన్ కుమార్ దివ్యాంగుడునకు హెూమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ (ఇంటి వద్దనే విద్యను)అభ్యసించేలా రాష్ట్ర ప్రభుత్వం అందించబడిన ప్రత్యేక కిట్ ను జిల్లా విద్యాశాఖ ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ గొల్లపల్లి సాంబయ్య, మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్లయ్య, జిల్లా కోఆర్డినేటర్ అర్షం రాజులు శనివారం జీవన్ కుమార్ ఇంటికి వెళ్లి ప్రత్యేక కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఐఇఆర్పీలు స్వరూప, రమేష్‌లు ఈ కిట్ ను ఉపయోగించే విధానంను విద్యార్థి కి సూచించారు.ఈ కిట్టు ద్వారా ఆ విద్యార్థి ఇంటి వద్దనే ఉంటూ విద్యను అభ్యసించడానికి వీలుగా ప్రత్యేకమైన పరికరాలు అందుబాటులో ఉంటాయని, వీటి ద్వారా ఐఏఆర్పీలు విద్యార్థి యొక్క తల్లిదండ్రులే స్వయంగా విద్యను అభ్యసించేలా చేయడానికి ఈ పరికరాలు ఉపయోగపడతాయని తెలిపారు.

## పంచాయతీ ఎలక్షన్ కొరకు స్ట్రాంగ్

### రూములను పరిశీలించిన జడ్పీ సీఈవో



**కాటారం ఆగస్టు 2(జనంసాక్షి):** కాటారం మండల పరిధిలో జిల్లా పరిషత్ సీఈవో మండలంలో పర్యటించి రాబోయే ఎలక్షన్లలో జడ్పిటిసి ఎంపీటీసీ ఎలక్షన్ ఓట్ల డబ్బాలను భద్రపరిచే స్థలాలను పరిశీలించారు.ఎలక్షన్లు సమీపిస్తున్న కొద్ది అధికారులు అలజడి మొదలైంది. ఎంపీటీసీ ఎలక్షన్ యొక్క ఓట్ల లెక్కింపు మండల కేంద్రంలోని వీటిసి కేంద్రాలను పరిశీలించారు.స్థానిక ఎంపీడీవో కాటారం కార్యదర్శి పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చిన్నారి మృతి...!

**చెన్నారావుపేట, ఆగస్టు 2 (జనంసాక్షి):** అనారోగ్యంతో చిన్నారి మృతి చెందిన సంఘటన చెన్నారావుపేట మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికుల కథనం ప్రకారం...ఇదే గ్రామానికి చెందిన బట్టి సంతోష్ సరిత దంపతుల కూతురు మాన్య (అమ్ములు) (2) అనే చిన్నారి గత వారం రోజులుగా తీవ్ర జ్వరంతో వాంతులు, విరేచనాలు చేసుకుంటుంది. కుటుంబ సభ్యులు చిన్నారిని నర్సంపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించి ఇంటికి తీసుకువచ్చారు. శనివారం చిన్నారి పరిస్థితి విషమంగా ఉండడంతో మళ్లీ తిరిగి కుటుంబ సభ్యులు నర్సంపేట ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న ఒక్కగానొక్క కూతురు మృతి చెందడంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చిన్నారి మృతదేహంపై పడి రోదిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.

## ఇసుక అక్రమ రవాణాపై ఫిర్యాదు

- పేరు ఇందిరమ్మ , తరలించేది పట్టణాలకు
- చాలా కాలం నుండి జరుగుతున్న ఇసుక దందా..



**కాటారం ఆగస్టు 2(జనంసాక్షి):** ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు జోడు శ్రీనివాస్, మండల నాయకులు మానెం రాజబాబు మాట్లాడుతూ.ఇందిరమ్మ ఇండ్ల గృహ నిర్మాణాల అవసరాలకై పరిమిషన్లు తీసుకుని అదేచగా ఇసుక అక్రమ రవాణా అనేది అధికార పార్టీ నాయకులు మరియు అధికారుల సమక్షంలో జరుగుతుందని దుయ్యబట్టారు, నిన్నటికి నిన్న కాటారం మండలం కొత్తపల్లి గ్రామంలో అక్రమ ఇసుక డంపు దగ్గర లారీ లోడింగ్ చేస్తుండగా పోలీస్ శాఖ వారు పట్టుకోవడం జరిగింది, ఇది ముమ్మాటికి బి ఆర్ ఎస్ పార్టీ విజయమని తెలియజేశారు, గత 18 నెలల నుండి ఇసుక అక్రమన జరుగుతుందని పలు వేదికగా మేము తెలియజేయడం జరిగింది, అయినా కానీ అధికారులు ఇప్పటివరకు స్పందించలేదు, కానీ అధికార పార్టీకి చెడ్డ పేరు వస్తుంది అని నష్ట నివారణ చర్యలో భాగంగా ఒకటి, రెండు వాహనాలను పట్టుకోవడం జరిగింది, ఇప్పటికైనా అధికారులు కళ్లు తెరిచి అక్రమంగా నిల్వచే సిన ఇసుక డంపులను సీజ్ చేసి ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా చూడాలని చూడాలని అదేవిధంగా కాటారం మండల కేంద్రంగా గృహ అవసరాల కొరకు ఒక ఇసుక పాలసీని తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో తేవాలని బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు రామిల కిరణ్, మండల నాయకులు మానెం రాజబాబు పాల్గొన్నారు.

## నానో యూరియా నానో డీఏపీ వాడకంపై

### భీమదేవరపల్లి రైతులకు అవగాహన



**భీమదేవరపల్లి:ఆగస్టు02(జనంసాక్షి):** మండల కేంద్రం భీమదేవరపల్లిలో శనివారం రైతులను నానో యూరియా, నానో డీఏపీ వాడకం వైపు ప్రోత్సహించేందుకు మండల వ్యవసాయ అధికారి (ఏఓ) పద్మ ఆధ్వర్యంలో ఒక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ పద్మ మాట్లాడుతూ, నానో యూరియా, నానో డీఏపీలను ఆకులపై పిచికారీ చేయడం వల్ల మొక్కలు పోషకాలను మరింత సమర్థవంతంగా గ్రహిస్తాయని తెలిపారు. దీని ఫలితంగా పంట దిగుబడి 8% వరకు పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా, నానో ఎరువుల వాడకం వల్ల పంటల నాణ్యత మెరుగు పడటంతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా అవి తోడ్పడతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో నానో ఎరువుల ప్రయోజనాలు మరియు వాటిని ఎలా ఉపయోగించాలనే విషయాలను రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిట్టంపల్లి ఐలయ్య, ఏఈఓ కమలహాసన్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటి డైరెక్టర్‌కు ఘన సన్మానం



**మహదేవపూర్: ఆగస్టు 2 (జనంసాక్షి):** సూరారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చల్ల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాటారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ముల్కల శ్రీనివాస్ రెడ్డిని శాలువాతో సన్మానించారు, మార్కెట్ కమిటి డైరెక్టర్ నియమాకానికి సహాయ సహకారాలు అందించిన రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీను బాబుకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ములకల రమేష్ రెడ్డి, తులసి మహేష్, ఒడేటి లచ్చిరెడ్డి, నాగుల బాపురెడ్డి,చల్ల మహేష్, అద్దరి తిరుపతి, రత్న లచ్చిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాతలకు అవగాహనా కల్పించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

- **అన్నదాతలకు అండగా ఉంటున్న ములుగు జిల్లా వ్యవసాయ శాఖా**
- **ఎరువులు, పురుగు మందుల గురించి తెలిపిన క్రిస్టల్ కంపెనీ**



**నూగూర్ వెంకటాపురం ఆగస్టు 02(జనంసాక్షి):** నకిలీ విత్తనాలు, ఎరువులు పురుగు ముందులు వాడి గత కొంత కాలంగా ఏజెన్సీ రైతులు మోస పోతున్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని వాజేడు వెంకటాపురం మండలాలకు చెందిన రైతులతో ఆదివాసీ నవనిర్మాణ సేన సౌజన్యం తో శనివారం రైతులకు అవగాహనా సదస్సు నిర్వహించారు. రైతులకు వ్యవసాయం పై సమగ్ర అవగాహనా కల్పించిన ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారులు , ఆచార్య ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయానికి చెందిన శాస్త్ర వేత్తలతో ఒంటి మామిడి గ్రామం లో ఈ సదస్సు నిర్వహించారు. వ్యవసాయ శాస్త్ర వేత్త అగ్రానమిస్ట్ డాక్టర్ నాగభూషణం మాట్లాడుతూ వరిలో సస్య రక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. వరి, మిర్చి, మొక్కజొన్న లో సరైన నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలన్నారు. పది నుండీ పదిహేను రోజుల వ్యవధి లోనే వరి నాటుకోవాలని అన్నారు. ముదురు నారు నాటితే అదనంగా ఇరవై ఐదు కిలోల ఎరువులు వేయాల్సిన ఉంటుందని తెలిపారు. లోతైన దుక్కులు వేసవిలో దున్నుకోవడం వల్ల తెగుళ్ల కు కారణం అయిన పురుగుల గూళ్ళు అధిక వేడికి పురుగులు అంతరించి పోతాయని కీటక శాస్త్ర వేత్త డాక్టర్ వీరన్న రైతులకు వివరించా రు. కిటకాలను పక్షులు తింటాయని అన్నారు. పంట చేనులో పక్షి స్తావరాలు ఏర్పాటు చేయాలన్నారు.ఎరువులు పురుగు మందుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడకాన్ని పెంచాలని రైతులకు తెలిపారు. వ్యవసాయ సహాయ సంచాలకులు అవినాష్ వర్మ మాట్లాడుతూ ఏజెన్సీ రైతుల అభ్యున్నతి కోసం పాటు పడే ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు వాసం నాగరాజు ఎనలేని కృషి చేస్తున్నారని అన్నారు. అందుకు వారికీ ఆయన ధన్యవాదములు తెలిపారు. ఆదివాసీ నవనిర్మాణ సేన సౌజన్యం తోనే రైతులతో ఈ సమావేశం సాధ్యం అయిందన్నారు. ఆధునిక పద్ధతులు అనుసరించాలని రైతులను కోరినారు. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు ఎక్కడ విక్రయించిన రసీదు తీసుకో వాలని సూచించారు. వ్యవసాయంలో మెలుకువలు కొరకు రైతులకు ప్రతి ఏటా శిక్షణ అవసరం అని నర్సింహా మూర్తి అన్నారు. ఆధునిక పద్ధతులు అనుసరించడం ద్వారా నాణ్యమైన అధిక దిగుబడులు వస్తాయని అన్నారు. మూస విధానంలో సాగు అప్పులకు దారి తీస్తుందని అన్నారు. ప్రతి సంవత్స రం రైతులకు సరైన శిక్షణ, సాగు మెలుకువలు నేర్పించాలని వ్యవసాయ అధికారులను కోరినారు...క్రిస్టల్ ఎరువులు పురుగు మందుల కంపెనీ తమ కంపెనికి చెందిన ఎరువులు పురుగు మందులు వాడితే అధిక దిగుబడి వస్తుందని కంపెనీ అధికారులు రామకృష్ణ, శ్రీనివాస్, రవి రైతులకు తెలిపారు.తమకు అవగాహనా కల్పించుటకు కారణం అయిన ఆదివాసీ నవనిర్మాణ సేన సంఘానికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు రాంబాబు, ప్రవీణ్, సుమారు రెండు వందల యాభై మంది పాల్గొన్నారు.

# కలెక్టర్‌ని ఆశ్రయించిన ఇందిరమ్మ ఇల్లు బాధితరాలు

**నూగూర్ వెంకటాపురం ఆగస్టు 02(జనంసాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండలం భోదాపురం గ్రామానికి చెందిన పొడెం స్నేహ ఇందిరమ్మ ఇల్లు లిస్టు వన్ లో ఎంపికైన తనకు ఇల్లు ఇవ్వలేదని ఈరోజు కలెక్టర్ ని ఆశ్రయించింది. వివరాలు ఇలా ఉన్నాయి. వెంకటాపురం మండలం బోదాపురం గ్రామానికి చెందిన పొడెం స్నేహ భర్త పేరు శివ వర్మ, వీరికి ఇద్దరు ఆడపిల్లలు సంతానం. వీరు ఒక మాములు రేకులు చుట్టూ బరకాలు కట్టుకొని ఒక చిన్న ఇంట్లో నివసిస్తున్నారు. పొడెం స్నేహ గతం లో గ్రామ పంచాయితీ యందు ఇందిరమ్మ ఇల్లు కొరకు గ్రామ సభలో ధరఖాస్తు చేసుకున్నారు. అన్ని విధాలుగా అర్హురాలైన పొడెం స్నేహ ఇందిరమ్మ ఇల్లు లిస్ట్ వన్‌లో పేరు వచ్చింది. కానీ అధికారులు తనకు వచ్చిన ఇల్లును తారుమారు చేసీ ఫైనల్ లిస్ట్‌గా ఎంపిక చేసిన ముందు విడతలో కొన్ని పేర్లు ఎంపిక చేయగా పొడెం స్నేహ పేరు రాలేదు. అయితే ప్రభుత్వం విడతల వారీగా ఇల్లు ఇస్తున్నారు.తర్వాత రెండో విడుతలో తనకు ఇల్లు వస్తుందేమో అని అనుకున్నారు. కానీ ఆమెకు తేదీ జూన్ 30 /2025 న ఆమె మొబైల్ నెంబర్‌కి టీఎస్ హౌస్ ఇందిరమ్మ పోర్టల్ నుండి మెసేజ్ వచ్చింది. ఆ మెసేజ్ ద్వారా తనకు లిస్ట్ వన్ మొదటి విడుతలోనే తనకు ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరి అయ్యిందని తెలుసుకొని తర్వాత రోజు గ్రామ పంచాయితీ కార్యాలయంకి వెళ్లి పంచాయతీ సెక్రటరీ ని ప్రశ్నించగా ఆమె మేము నిర్ధారించిన పేర్లు కాకుండా మొత్తం కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ ఎంఎల్‌ఎలు మాత్రమే పేర్లు నిర్ధారించి మాకు లిస్ట్ ఇస్తున్నారని ఆమె చెప్పడం జరిగింది. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో అసలు ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ఎం జరుగుతుంది అని ఆమె పలుమార్లు విచారణ చేయగా కాంగ్రెస్ పార్టీ నాయకులు అసలు నిజమైన అర్హులను కాకుండా వారి అనుకూలమైనా వారి పేర్లు ఎంపిక చేస్తున్నారని అంతేకాకుండా గతంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరి అయిన వారి పేర్లు కూడా ఎంపిక చేసారని మరియు కొన్ని లిస్ట్ రెండు లిస్ట్ మూడు లోని పేర్లు కూడా ఇందిరమ్మ ఇళ్ళకి అర్హులుగా ఎంపిక చేసారని అసలు లిస్ట్ వన్ లోని పేర్లు గల వారికీ ఇల్లు ఇవ్వకుండా అనర్హులు కు ఇల్లు ఆమె ఈరోజు కలెక్టర్ ఆఫీస్‌లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది.




# పథకాలపై రైతులకు అవగాహన



**ఖానాపూర్ ఆగస్టు 02 (జనంసాక్షి):** మండలంలోని బావాపూర్, సింగపూర్, రాజుర గ్రామాలలో బ్యాంకు అధికారులు శనివారం రైతులకు వ్యవసాయ సంబంధిత పథకాలపై అవగాహన కల్పించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పంట రుణాలకు సంబంధించి రైతులకు కూలంకషంగా వివరిం చారు. ఖానాపూర్, పెంబి పరిసర ప్రాంతాలలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, తెలంగాణ గ్రామీణ బ్యాంకుల ఆధ్వర్యంలో రైతులకు ఉపయోగపడేలా కోల్డ్ స్టోరేజీల నిర్మాణానికి సహకారం అందిస్తామని లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ తెలిపారు. ఎమ్మెస్ఎంఈ శాఖ ద్వారా ఆహార ఉత్పత్తి ప్రాసెసింగ్ సూక్ష్మ పరిశ్రమలు నెలకొల్పడానికి ఉన్న పథకాలపై రైతులకు డిస్టిక్ రిసోర్స్ పర్సన్ అభినవ్, అవినాష్ లు వివరించారు.ఈ కార్యక్రమాలలో జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ నరసింహారెడ్డి, శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## పశువుల ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి



**కడెం,ఆగస్టు2(జనంసాక్షి):** పశువుల ఆరోగ్యం పట్ల ఏటువంటి సమస్య లున్న వెటర్నరీ వైద్యుల సేవలను వినియోగించుకోవాలని నిర్మల్ జిల్లా వెటర్నరీ అధికారి డాక్టర్ రాజేశ్వర్ సూచించారు. శనివారం కడెం మండలం ధర్మాజీపేట్ గ్రామంలో గత 2 రోజుల క్రితం క్రిమిసంహారక మందు చల్లిన గడ్డిని తిని అస్వస్థతకు గురై ఇప్పటివరకు 6 గేదెలు మృతి చెందగా గ్రామంలో ఉన్న మిగతా అన్ని గేదెలకు పశు వైద్యాధి,కారులు గ్రామంలో పశు వైద్య శిబిరం నిర్వహించి ఉచితంగా టీకాలు వేసి మందులను అందజేశారు. అలాగే పలు పశువుల రక్త నమూనాలు సేకరించి ఆదిలాబాద్, హైదరాబాద్ ల్యాబులకు పరీక్షల నిమిత్తం పంపించడం జరుగుతుందని జిల్లా పశువైద్యాధికారి రాజేశ్వర్ తెలిపా రు. పశు ఆరోగ్యం పట్ల ఎటువంటి సందేహాలున్న వెంటనే మండల పశువైద్య సిబ్బందిని సాంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమ ంలో ఏడిడిఎల్ సతీష్, పశు వైద్యాధికారులు మహేష్, సౌందర్య సిబ్బంది రాజేశ్వర్, నారాయణ, గోపాల్, మదన్, రమేష్,పాల్గొన్నారు.

### మదర్ థెరిస్సా మండల సమైక్య ఏపీఎంగా

# బాధ్యతలు స్వీకరించిన అదరసంధి రాజీరుకు

- **మదర్ థెరిస్సా మండల సమాఖ్య సిబ్బంది**



**పర్వతగిరి ఆగస్టు 2 (జనంసాక్షి):** పర్వతగిరి మండల కేంద్రంలో మదర్ థెరిస్సా మండల సమైక్యలో గత ఆరు సంవత్సరాలుగా విధులు నిర్వహించిన ఏపీఎం తోటకూరి కృష్ణమూర్తి సాధారణ బదిలీల్లో భాగంగా కేసముద్రం మండలానికి బదిలీ కావడం జరిగింది. అదేవిధంగా మదర్ థెరిస్సా మండల సమైక్య ఏపీఎంగా అదరసంధి రాజీరు కేసముద్రం మండలం నుంచి బదిలీ అయి శనివారం మదర్ థెరిస్సా మండల సమాఖ్య పర్వతగిరిలో భాద్యతలు స్వీకరించడం జరిగింది.ఈ సందర్భంగా మదర్ థెరిస్సా మండల సమైక్య సిబ్బంది మరియు వివోఏలు ఏపిఎం కు స్వాగతం పలకడం జరిగింది. సీసీలు రమాదేవి రవీందర్ రాజు సుధాకర్ కాంతయ్య, మహిళా రైతు ఉత్పత్తి దారుల కంపెనీ సీఈఓ శ్రీనివాస్ అకౌంటెంట్ రాధిక ఆపరేటర్ అరుణ వివో ఏలు యాకస్వామి సంధ్య కవిత జోష్ణ లావణ్య హాజరు కావడం జరిగింది.

# తాసిల్దార్ కార్యాలయంలో రికార్డులను

## తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**భీమిని ఆగస్టు 2 (జనంసాక్షి):** మంచిర్యాల జిల్లా అసిస్టెంట్ కలెక్టర్గా బాధ్యతలు స్వీకరించిన చంద్రయ్య శనివారం భీమిని తాసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. భూభారతిలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులు ఏ మేరకు పరిష్కరించారు ఎలాంటి దరఖాస్తులు భూభారతులు రైతులు అందించారు వాటి వివరాలను తహసిల్దార్ బికర్నదాస్ ను అడిగి తెలుసుకున్నారు సిబ్బందితో మాట్లాడుతూ కార్యాలయంలో ఎలాంటి పెండింగ్ పండ్లు లేకుండా ఎప్పటి పనులను అప్పుడు పూర్తి చేసి రైతు సమస్యలను పరిష్కరించాలని. భారతి ద్వారా దరఖాస్తు చేసుకొని ఉన్న రైతులకు సంబంధించి అర్హత ఉన్న వారి అందరి సమస్యలను పరిష్కరించాలని అన్నారు రేషన్ కార్డులు ఎన్ని అందించారు ఇంకా ఎవరైనా అర్హత ఉండి రేషన్ కార్డు పొందని వారు ఉంటే వివరాలు సేకరించి రేషన్ కార్డులు అందించాలని సిబ్బందికి సూచించారు. కార్యాలయంలో జరుగుతున్న రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పరిశీలిం చారు. తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయవద్దని రికార్డులను పరిశీలించిన అనంతరమే రిజిస్ట్రేషన్ చేయాలని తహసిల్దార్‌కు సూచించారు. ఆర్ఐ వెంకటేశం సీనియర్ అసిస్టెంట్ కొండయ్య డిటి గోవర్ధన్ కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# జేఏసీ బంద్ విజయవంతం

- **జేయసి నాయకుల అరెస్ట్ విడుదల**




**ఖానాపూర్ ఆగస్టు 02 (జనంసాక్షి):** రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గానికి మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఖానాపూర్ లోనే ఏర్పాటు చేయాలని జేఏసీ ఇచ్చిన బందు పిలుపుతో శనివారం పట్టణంలో బంద్ విజయవంతం అయ్యింది. బంద్ సందర్భంగా వ్యాపార, వాణిజ్య సంస్థలతో పాటు ప్రైవేటు విద్యాసంస్థలు మూసి ఉంచారు. కాగా పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలను మూసివేసి బందుకు సహకరించాలని జేఏసీ నాయకులు కోరారు.పోలీసులు కల్పించుకొని జేయసి నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుద ల చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడారు. ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ ను ఖానాపూర్ లోనే ఏర్పాటు అయ్యేంతవరకు ఎన్ని అడ్డంకులు వచ్చినా ఉద్యమం ఆపేద లేదని స్పష్టం చేశారు. అరెస్ట్ అయిన వారిలో జేఏసీ నాయకులు కాశ వేణి ప్రణయ్, శ్రీనివాస్, సాగి లక్ష్మణరావు, కొండాడి గంగారావు, సతీష్, ఉన్నారు.

## ఉద్యోగులు నిబద్ధతతో పనిచేస్తే ఎక్కడైనా ప్రజల మన్నలను పొందుతారు

• కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి



**శాయంపేట, ఆగస్టు 2 (జనంసాక్షి):** ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడైనా నిబద్ధతతో పని చేస్తే తప్పక ప్రజల మన్నలు పొందుతారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం లోని సురేఖ మండల సమైక్య ఏపిఎం శ్రీధర్ రెడ్డి బదిలీ కాగా బుచ్చి రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు వీడ్కోలు పలికారు. ఈ క్రమంలో శ్రీధర్ రెడ్డికి పుష్ప గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భ ంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమేనని అన్నారు. శాయంపేట మండలంలో సుదీర్ఘంగా పనిచేసిన శ్రీధర్ రెడ్డి సేవల ను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిందం రవి, చింతల రవిపాల్, మారపల్లి రాజేందర్, మారపల్లి వరదరాజు, గజ్జి ఐలయ్య, లడే రాజ్ కుమార్, మారపల్లి కట్టయ్య, చిరంజీవి పాల్గొన్నారు.

## చెన్నారావుపేట ఏపీఎంగా తిలక్ కుమార్

• ముక్కెర ఈశ్వర్ గీసుకొండకు బదిలీ



**చెన్నారావుపేట, ఆగస్టు 2 (జనంసాక్షి):** చెన్నారావుపేట ఏపీఎంగా తిలక్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. సెర్ప్ ప్రాజెక్టు స్టేట్ సీఈవో దివ్య దేవరాజన్ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద బదిలీ ఉత్తర్వులను జారీ చేశారు. చెన్నారావుపేట ఏపీఎంగా పనిచేసిన ముక్కెర ఈశ్వర్ బదిలీ పై గీసుకొండ మండలానికి వెళ్లారు. తిలక్ కుమార్ మహబూబాబాద్ ఏపీ ఎంగా పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు ముక్కెర ఈశ్వర్ నుండి ఆయన బాధ్యతలను తీసుకున్నారు. ఈ సందర్భంగా సీసీలు కట్టయ్య, సుజాత, శ్రీలత, మంజుల, మాణిక్యంలు పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మీసేవ కేంద్రాలు అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటాం




**కాటారం ఆగస్టు 2(జనంసాక్షి):** మీ సేవా ద్వారా అందించే పౌర సేవలకు ప్రభుత్వంనిర్దేశించిన రుసుము కంటే అదనంగా తీసుకుంటే చర్యలు తప్పవ ని ఈడీఎం శ్రీకాంత్ స్పష్టం చేశారు. శనివారం కాటారం మండల కేంద్రం లోని మీ సేవా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సేవల అందుబాటు, ప్రజలకు అందిస్తున్న సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించారు. ప్రజలు ఏవైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే సంబంధిత అధికారులను సంప్రదించాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలంది ంచాలని నిర్వాహకులకు సూచించారు. ప్రజలకు అంతరాయం లేకుండా సేవలు అందించాలని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలంది ంచడమే మీ సేవా కేంద్రాల కర్తవ్యం తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా అందించు సేవలకు సంబంధించి ధరల పట్టిక ఏర్పాటు చేయాలని మీ సేవా కేంద్రం నిర్వహకులను ఆదేశించారు.

## పీఎం కిసాన్ పథకంపై ముల్కనూరు సొసైటీలో రైతులకు అవగాహన సదస్సు

**భీమదేవరపల్లి:ఆగస్టు02(జనంసాక్షి):** ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పథకం 20 వ, విడత విడుదల సందర్భంగా శనివారం భీమదేవరపల్లి మండలం ముల్కనూరు సహకార సంఘం, క్రిభ్కో, ఐ.పి.ఎల్, ఇఫ్కో సంయుక్తంగా ఒక అవగాహన సదస్సును నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో రైతులు, సహకార సంఘం సభ్యులు,వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా, పీఎం కిసాన్ పథకం కింద అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి రూ. 6,000 కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని, ఈ మొత్తం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని గుర్తు చేశారు. రైతులు ఆన్‌లైన్‌లో తమ పీఎం కిసాన్ పథకం స్థితిని ఎలా తనిఖీ చేయాలి, ఆధార్, బ్యాంకు వివరాలను ఎలా అప్‌డేట్ చేయాలి, లబ్ధిదారుల జాబితాలో తమ పేరు ఉండేలా చూసుకోవడం ఎలాగో ఈ సమావేశంలో వివరించారు. ఈ పథకం ద్వారా రైతులు తమ వ్యవసా య ఖర్చులను ఎలా తగ్గించుకోవచ్చో కూడా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా క్రిభ్కో సేల్స్ ఆఫీసర్ తులసీదర్ రెడ్డి, ఐ.పి.ఎల్ సేల్స్ ఆఫీసర్ రాంబాబు, ఇఫ్కో సేల్స్ ఆఫీసర్ అక్షయ్ రెడ్డి మాట్లాడుతూ, తమ సంస్థలు రైతులకు నాణ్యమైన ఎరువులను సకాలంలో సరఫరా చేయడానికి, సమగ్ర పోషక నిర్వహణపై అవగాహన కల్పించడానికి కృషి చేస్తున్నాయని వివరించారు. యూరియా, డీఏపీ,



ఎన్పీకే, లిక్విడ్ బయోఫెర్టిలైజర్లు వంటి సమతుల్య ఎరువుల వినియోగం యొక్క ప్రాముఖ్యతను వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముల్కనూరు సంఘం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, జనరల్ మేనేజర్ రాంరెడ్డి, ఉపాధ్యక్షులు వీరయ్య, కార్యవర్గ సభ్యులు, మరియు ఇతర సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అడెల్లి పోచమ్మ ఆలయంలో వేలం

• ఆదాయం 5.42 లక్షలు



**సారంగాపూర్,ఆగస్టు2(జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ మహ అడెల్లీ పోచమ్మ ఆలయంలో శనివారం బహిరంగ వేలం పాటలు ఈవో రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. టెండర్లలో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చారు. ఇదుపుడు పిల్ల మేకలు సేకరించుకునే హక్కులకు గాను 81000 వేలు, కొబ్బరి ముక్కలు ప్రోగు చేసుకునే హక్కును గాను 43000 వేలు, తై బజార్ వసులు చేసుకునే హక్కును గాను 4 18000 వేలు రాగా ఈ మూడు వేళల ద్వారా మొత్తం 5,42000 వేలు ఆదాయం సమకూరింది. కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు, ప్యాలాలు పుట్నాలు అమ్ముకునే హక్కు, బొమ్మలు కంకణాలు సిడిల ఫోటోలు అమ్ముకునే హక్కు, టోల్ టాక్స్ వసూలు చేసుకునే హక్కు, ఇతరములు ఆగస్టు 12 తేదీన వేల ఉంటుందని ఆలయ కార్యనిర్వాహణాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్, మాధవరావు, ఆలయ సిబ్బంది వేలం పటకు వచ్చిన వారు ఉన్నారు.

## స్పోర్ట్స్ స్కూల్లో సీట్ సాధించిన అశ్వితను సన్మానించిన బిల్లా సుధీర్ రెడ్డి



**రాయపర్తి,ఆగస్టు 02(జనంసాక్షి):** మండల కేంద్రానికి చెందిన గారె కమలాకర్ వసుమతి దంపతుల కుమార్తె గారె అశ్విత ఇటీవల హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో సీటు సాధించిన సందర్భంగా చిన్నారిని అభినందించి ఆర్థిక సహాయం అందించి శుభాకా ంక్షలు తెలిపిన మాజీ టీపీసీసీ కార్యదర్శి బిల్లా సుధీర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మచ్చ రమేష్,పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పిరని ప్రవీణ్ ,మండల నాయకులు ఎండి నయీమ్,మహమ్మద్,స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ



**నెరడిగొండ ఆగస్టు2(జనంసాక్షి):** బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు వారి చిన్న తమ్ముడు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని టైలర్ కాలనికి చెందిన ఉపాధ్యాయు లు రాథోడ్ నర్సింగ్ నాయక్ గుండె పోటుతో శుక్రవారం రోజున స్వర్గ స్తులైనందుకు. శనివారం రోజున విషయం తెలుసుకున్న గిరిజన లంబాడీల ఐక్య వేదిక అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ తోపాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దావుల బోజన్న మహేందర్ రెడ్డి నాయకులు కలసి బోథ్ మాజి ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు ఇంటికెళ్లి పరామ ర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్వర్గస్తులైన టీచర్ నర్సింగ్ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు.

## సిహెచ్‌పిలో ఏఐటీయూసీ సంఘం ఆధ్వర్యంలో ద్వార సమావేశం



**నస్పూర్ (జనంసాక్షి):** ఏరియాలోని సింగరేణి సి.హెచ్.పిలో శనివారం ఏఐటీయూసీ సంఘం ఆధ్వర్యంలో సంఘం అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారా మయ్య హాజరవగా శనివారం ద్వార సమావేశం ఏర్పాటు చేయడం జరిగిం ది. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ జూలై నెలలో ఆర్ఎల్‌సి దగ్గర జరిగిన అగ్రిమెంట్లో డిస్మిస్ అయిన జే.ఎం.ఇ.టిలకు తిరిగి ఉద్యోగం లోకి తీసుకోవడానికి అగ్రిమెంట్ చేయించడం జరిగిందని, డైరెక్టర్ స్థాయిలో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో మెడికల్ అన్ఫిట్ అయినా మైనింగ్ సూపర్వై జర్లని సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వడానికి ఒప్పుకుంది కాకపోతే మొన్న జరిగిన మెడికల్ బోర్డులో మైనింగ్ సూపర్వైజర్లు అన్ఫిట్ అయినప్పటికీ వారికి జనరల్ అసిస్టెంట్ గా ఇచ్చారని, వారికి కూడా సర్ఫేస్ లో సూటబుల్ జాబ్ ఇవ్వడానికి కంపెనీ ఒప్పుకుందని,2018 నుండి మెడికల్ అన్ఫిటై సర్ఫేస్లో జనరల్ అసిస్టెంట్ గా చేస్తున్న వారికి కూడా సూటబుల్ జాబ్ ఇవ్వడానికి కంపెనీ ఒప్పుకుందని వాటికి సంబంధించిన సర్క్యులర్ త్వరలో వస్తాయని ,సింగరేణి కి రావాల్సిన 40వేల కోట్ల బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం పైన ఇక్కడి ప్రజా ప్రతినిధులు ఒత్తిడి తెచ్చి వెంటనే చెల్లించేలాగా చొరవ చూపాలని ,అలవెన్సుల మీద ట్యాక్స్ చెల్లించే విధంగా,సొంత ఇంటి పథకం స్ట్రక్చర్ మీటింగ్లో యాజమాన్యం ఒప్పుకుందని వాటి యాజమాన్యంతో చర్చలు జరుగుతున్నాయని,అదేవిధంగా శ్రీరాంపూర్ లో ఎవరైతే కంపెనీ క్వార్టర్లో నివసిస్తున్నారో వద్దనుకుంటే కంపెనీ వాపస్ తీసుకుంటుందని వారికి క్వార్టర్ వెకేషన్ సర్టిఫికెట్ కూడా ఇస్తుందని దానికి సంబంధించిన సర్కులర్ కూడా త్వరలో రాబోతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ బ్రాంచ్ సెక్రెటరీ బాజీ సైదా,అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ మోత్కూరి కొమరయ్య,జిఎం చర్చల ప్రతినిధులు ప్రసాద్ రెడ్డి,బద్రి బుచ్చయ్య,పిట్ సెక్రటరీ తిరుపతి ,అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీ సాయిరాజ్,మీడియా ఇన్చార్జి రాజ్ కుమార్ ,నాయ కులు రమేష్,కలమడుగు లచ్చయ్య ,జంగ నారాయణ,మండ పాల్గొన్నారు.

## రాజ్‌గోండ్ సేవా సమితి మండల కార్యవర్గ కమిటీ ఎన్నిక



**నేరేడిగొండ ఆగస్టు 2(జనంసాక్షి):** మండల కేంద్రంలో రాజ్ గోండ్ సేవా సమితి మండల కార్యవర్గ కమిటీని జిల్లా అధ్యక్షులు పంద్రం శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఎన్నుకోవడం జరిగింది. రాజ్ గొండ్ సేవ సమితి మండల గౌరవ అధ్యక్షులుగా ఆత్రం సోనేరావు అధ్యక్షులు ఆత్రం నగేష్ ప్రధాన కార్యదర్శి జుగ్నక్ ప్రకాష్ లను సర్మేడిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో లఖంపూర్ రాయి సెంటర్ సర్మేడి ఆత్రం గంగారాం రోల్ మామడ పటేల్ అర్క యాదవురావు యపాల్ గూడా పటేల్ మండడి భీంరావ్ బోథ్ మండల అధ్యక్షులు కనక అమృత్ రావ్ మాజీ ఎంపిటిసిలు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# స్నేహమేరా జీవితం... స్నేహమేరా శాశ్వతం...!

1935లో యూఎస్ఏ ప్రభుత్వం ఆగస్టు మొదటి శనివారం ఒక వ్యక్తిని మరణశిక్షతో చంపడంతో ఆ విషాదాన్ని భరించలేని అతని స్నేహితుడు మరుసటి రోజు ఆదివారం ఆత్మహత్య చేసుకున్నాడు. స్నేహితుని మరణాన్ని తట్టుకోలేక తాను ఆత్మహత్య చేసుకున్న ఆగస్టులో వచ్చే మొదటి ఆదివారాన్ని ఫ్రెండ్ షిప్ డే గా యూఎస్ఏ ప్రభుత్వం ప్రకటించింది. అప్పటినుండి ప్రపంచవ్యాప్తంగా నేడు ఆదివారం స్నేహితుల సంబరాలను జరుపుకుంటున్నారు.

**సోషల్ మీడియా హల్ చల్...**

ప్రపంచంలో సోషల్ మీడియా హల్ చల్ చేస్తోంది. చదువుకున్న రోజుల్లో విడిపోయిన వాళ్లంతా చాలా స్నేహంగా ప్రస్తుతం సోషల్ మీడియా ద్వారా అందుబాటులో ఉంటున్నారు. నిత్యం ఫేస్ బుక్, వాట్సప్, వాట్సప్ గ్రూపులలో టైం పాస్ బాగా చేస్తున్నారు. అయితే సోషల్ నెట్ వర్కింగ్ సైట్ ల వల్ల దూరమైన స్నేహితులు వీటి ద్వారా చాలా దగ్గరయ్యారని సంబరపడుతున్నారు కొందరు వాట్సప్ ఉత్సాహవంతులు. వాట్సప్, ఫేస్ బుక్ ద్వారా స్నేహితులు ఎప్పుడూ టచ్ లో ఉంటున్నారు. సరదాగా ఆడి పాడిన స్నేహితులు దూరమైనందుకు బాధపడ్డామని ఇప్పుడు వాట్సప్, ఫేస్ బుక్ పుణ్యమా అని వాళ్లను కలుసుకునే అవకాశం దక్కిందంటున్నారు. మార్కెట్లోకి స్మార్ట్ ఫోన్లు వచ్చినప్పటి నుండి సోషల్ మీడియా ప్రభావం ఎక్కువగా చూపుతోంది. వాటి సేవలను కూడా అధికంగా వినియోగిస్తున్నారు.

**వాట్సప్ హంగామా...**

ఖండాలు దాటిన స్నేహాన్ని వాట్సప్ కలిపింది. ఇప్పుడు చిన్నప్పుడు స్కూల్లో పదవ తరగతి చదివిన స్నేహితులందరూ దూరమయ్యారు. వాట్సప్ పుణ్యమా అని వాట్సాప్ లో ఎప్పటికప్పుడు వారి ప్రతి కదలికలను పంచుకుంటున్నారు. 2009లో దీని ఆవిష్కరించినా ఇప్పుడు అందరి చేరువలోకి వచ్చింది. మన దేశంలో దాదాపు 98 మిలియన్ల జనాభా దీని వాడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రపంచంలో ఏ మూల నుంచి అయినా దీన్ని ఉపయోగించుకునే సౌకర్యం, సర్వీస్ ప్రొవైడర్లతో సంబంధం లేకుండా ఎటువంటి చార్జీలు చెల్లించాల్సిన అవసరం లేకపోవడంతో అందరూ మొగ్గు చూపుతున్నారు. రోజుకు 90 కోట్లకు పైగా ఫోటోలు, 120 కోట్లకు పైగా మెసేజ్ లు వాట్సాప్ ద్వారా షేర్ అవుతున్నట్లు సమాచారం. 4 జీ, 5 జీ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రావడం వాటికి తోడు వైఫై కనెక్షన్లు సులువు కావడంతో ఎప్పుడు గ్రూపులలోనే బిజీ బిజీగా ఉంటూ రోజంతా గడుపుతున్నారు.

**వీడియో కాల్...**

ప్రస్తుతం మార్కెట్లోకి వస్తున్న వివిధ రకాల స్మార్ట్ ఫోన్లలో ఎన్నో యాప్స్ అందుబాటులోకి వచ్చాయి. ఫ్రీ వీడియో కాలింగ్ సౌకర్యం ఎంతసేపైనా ఫ్రీగా



మాట్లాడుకోవచ్చు. కేవలం డేటా చార్జీలు తప్ప మెయిన్ బ్యాలెన్స్ చార్జి పడదు. దీంతో దూరాన ఉన్న మిత్రులు దగ్గరగా ఉన్నట్లు మాట్లాడుకునే అదృష్టాన్ని కల్పించింది. వీడియో కాల్ ద్వారా ఒకరినొకరు చూసుకుంటూ మాట్లాడుకుంటున్నారు.

**ఫ్రెండ్స్ తో నిత్యం టచ్ లో...**

వాట్సప్ మొబైల్స్ లో ఇప్పుడు ఒక ముఖ్యమైన అప్లికేషన్ ఫోన్లో మాట్లాడుకోవడానికి బ్యాలెన్స్ లేకపోయినా పర్వాలేదు కానీ వాట్సప్ ఆప్షన్ లేకపోతే మాత్రం నేటి యువత నిమిషం కూడా ఉండలేకపోతున్నారు. పొద్దున లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ఫ్రెండ్స్ తో నిత్యం టచ్ లో ఉండటమే ఇందుకు కారణం. ఏ చిన్న విషయాన్నైనా సెకండ్లలో అందరితో ఫోటోల రూపంలో షేర్ చేసుకుంటున్నారు. అంటే వాట్సప్ యువతను చాలా బాగా ఆకర్షిస్తూ ఆదరించింది.

## తాగునీరు కలుషితం ఇలా..
# మరి తాగేది ఎలా....!

ఆ నీటిని త్రాగితే అనారోగ్య సమస్యలను కొని తెచ్చుకోవడమేనని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్ అధికారులు తక్షణమే స్పందించి గేట్ వాల్ లీకేజీ నీ పూర్తిచేసి గేట్ వాల్ పై మూత పెట్టి దుమ్ము ధూళి చేరకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

**మాకు ఈ కలుషిత మంచినీరే దిక్కు : ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగ్గిళ్ళ సురేష్ మాదిగ**



మా పొదుమూరు గ్రామానికి వచ్చేటువంటి త్రాగునీరు పూర్తిగా కలుషితమవుతున్నాయని పలుమార్లు ఈ విషయంపై పంచాయతీరాజ్ అధికారులకు పలుమార్లు వెల్లడించామని అధికారులు కనీసం పట్టించుకున్న పాపాన పోలేదు. త్రాగు నీటిని గేట్ వాల్ లీకేజ్ అయినటువంటి పైపులైను ద్వారానే నీటిని విడుదల చేయడం జరుగుతుందని సమయంలో పైపులైన్ ద్వారా వచ్చేటువంటి త్రాగునీరు పూర్తిగా రంగు మారి తాగడానికి పనికిరాకుండా వస్తున్నాయి. ఆ నీరు అంతా మళ్లీ మంచిగా రావాలంటే కనీసం 20 నిమిషాల సమయం తర్వాతనే నీళ్లు పట్టుకుంటున్నామని ఈ విషయంపై అధికారులకు వెల్లడిస్తే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఈ విషయంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి శుద్ధమైన త్రాగునీటినీ మా గ్రామస్తులకు అందించాలని అధికారులను కోరుకుంటున్నాను.



## నూతన విద్యాధికారికి ట్రస్మా ఆధ్వర్యంలో సన్మానం

**సారంగాపూర్, ఆగస్టు2(జనం సాక్షి) :** జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు నూతనంగా ఎంఈఓ బైరీ మహేందర్ కి సారంగాపూర్ మండలం ఎంఈఓ గా బాధ్యతలు అప్పగించడంతో ట్రస్మ ఆధ్వర్యంలో ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం శనివారం శాలువాతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ స్కూల్ ఉపాధ్యాయులు రేగుంట గంగాధర్,రమేష్,నవీన్,పోశెట్టి,గంగాధర్,ప్రకాష్,నిఖిల్ , పాల్గొన్నారు.

## కాసిపేట ఎపియంగా ఎం.రాజ్ కుమార్ బాధ్యతలు

**కాసిపేట ఆగస్టు 2 (జనం సాక్షి) :** కాసిపేట మండల కేంద్రం లోని తెలుగుతల్లి మండల సమాఖ్య కు ఎపియం గా ఎం.రాజ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ లో ఇటీవలే నిర్వహించిన సాధారణ బదిలీల్లో కాసిపేట లో విధులు నిర్వహిస్తున్న ఎ. వెంకటేశ్వర్లు ( ఎపియం) హాజీపూర్ మండలానికి బదిలీ అయ్యారు. అతని స్థానంలో జైపూర్ మండలం లో విధులు నిర్వహిస్తున్న ఎపియం రాజ్ కుమార్ గారు కాసిపేటకు బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎపియంను శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతించారు. కార్యక్రమంలో ఏపీఎం ,వెంకటేశ్వర్లు ,సిసి లు ఎస్ రాజమల్లు, పి రాజమల్లు, అశోక్, వసంత, శారదా, కె లక్ష్మి , పి లక్ష్మి, ఎమ్మెస్ సిబ్బంది , మండల సమాఖ్య ఓబిలు , తదితరులు పాల్గొన్నారు.

## అమీనాబాద్ మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన రాష్ట్ర మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్...

**చెన్నారావుపేట, ఆగస్టు 2 (జనం సాక్షి):** మండలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను రాష్ట్ర మోడల్ స్కూల్ డిప్యూటీ డైరెక్టర్ దుర్గాప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మోడల్ స్కూల్ లోని అన్ని ల్యాబ్ లను పరిశీలించారు. అదేవిధంగా మధ్యాహ్న భోజన బియ్యం నిల్వ ఉన్న గదిని సందర్శించారు. మెడికల్ రూమ్, విద్యార్థుల తరగతులు, ఉపాధ్యాయులు బోధిస్తున్న తీరును ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సిహెచ్. జ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సంపూర్ణత అభియాన్ రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవం

**కన్నాయిగూడెం బ్లాక్‌లో కీలక సూచికల సంతృప్తత కోసం అద్భుతమైన కృషికి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కు పురస్కారం.**

**ములుగు ప్రతినిధి, ఆగస్టు 02(జనంసాక్షి) :** సంపూర్ణత అభియాన్ కార్యక్రమం అమలులో అద్భుతమైన ప్రతిభ కనబరిచిన జిల్లా కలెక్టర్లను సత్కరించేందుకు హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవం ఘనంగా జరిగింది. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో, తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అత్యుత్తమ పనితీరు కనబరిచిన జిల్లాల కలెక్టర్లకు అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా కన్నాయిగూడెం బ్లాక్‌లో కీలక పనితీరు సూచికల సంతృప్తతను



సాధించడంలో విశేష కృషి చేసినందుకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కు అవార్డు లభించింది.

## ఆర్ఐ కమలనే కొనసాగించాలి

**తుడుందెబ్బ మండల అధ్యక్షుడు సంద్ర భూమయ్య**

**కాసిపేట ఆగస్టు 2 (జనం సాక్షి) :** కాసిపేట మండల 1 ఆర్ ఐ (గిర్దవార్) కమలనే కొనసాగించాలని, గతంలో పని చేసి వెళ్లిన శ్వేత రైతుల సమస్యలను పట్టించుకోలేదని, మరల ఆమెనే కేటాయించడం సరైంది కాదని తుడుందెబ్బ మండల అధ్యక్షుడు సంద్ర భూమయ్య అన్నారు. శనివారం మండలంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బోజన్న కు ఆర్ఐ గా కమలనే కొనసాగించాలని కోరుతూ నాయకులు వినతి పత్రం అందజేశారు. శ్వేత ఆర్ ఐ రైతుల భూముల మోకా మీదకు రాకుండా కాలయాపన చేసేదని, ఆదివాసీల సమస్యలను పట్టించుకోలేదని ఆరోపించారు. మండల ప్రధాన కార్యదర్శి కుర్సింగ తిరుపతి, కోడప అనంతరావు , ఆదివాసి నాయక పోడ్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల బాపు, హనుమంతు,మెంద్రపూ రాజన్న , ఆడే కృష్ణారావు, ఆడే బాదు,తదితరులు పాల్గొన్నారు

## 12న 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక

**చెన్నారావుపేట, ఆగస్టు 2 (జనం సాక్షి):** ఈనెల 12వ తేదీన మంగళవారం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం 16వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక సభను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నల్ల శ్రీవాణి శనివారం తెలిపారు. చెన్నారావుపేట మండలంలోని 30 గ్రామాలలో 1 ఫిబ్రవరి 2024 నుండి 31 మార్చి 2025 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందాలు తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. గ్రామాలలో గ్రామసభలు పూర్తి చేసిన తర్వాత తుది నివేదికను ప్రజావేదిక సభలో సమర్పిస్తారని తెలిపారు. ప్రజా వేదిక సభ ఉదయం 10 గంటలకు చెన్నారావుపేట మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో జరుగుతుందని గ్రామ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు విధిగా హాజరుకావాలని ఆమె కోరారు.